ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది | తప్పక చదవండి

ఉదయం ...
304534
సోమవారం
ఆంధ్రపత్రిక
11-9-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 160
పుటలు : 4
వెల : 25 పైసలు

అందమైన వజ్రములు
వ్యవస్థీకృతమైన ఆనంద మిచ్చే లక్షణమతి... అది మంచిదై వుండాలి పైగా మీరే యివ్వదలిచిన శ్రేష్ఠమైన వజ్రములకు పేరు పొందిన
బా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

కాశ్మీర్‌గురించి అబ్దుల్లాతో చర్చలు విరమణ: కేంద్రానికి జనసంఘ కార్యవర్గం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 10 : కాశ్మీర్ వ్యవహారంలో కేంద్రప్రభుత్వం షేక్ అబ్దుల్లాతో చర్చలు జరపటం వెంటనే విరమించాలనీ, సిక్కింను భారత్ సామ్రాజ్యంగా చేసుకుంటూ రాజ్యాంగాన్ని సవరించి, కాశ్మీర్ విషయంలో ప్రభుత్వం తీరోగమన విధానం అవలంబించటం భారతీయుల దాసతనం జనసంఘం జాతీయ కార్యవర్గం ఇవాళ ఒక తీర్మానం ఆమోదించింది.

కాశ్మీరులో 1953 నాటి యథాస్థితి నెలకొల్పాలనే షేక్ అబ్దుల్లా వాదం, గడియారాన్ని వెనుకకి త్రిప్పినట్లు, కాగలదనీ, ఇందువల్ల తీవ్ర పరిస్థితులు ఉత్పన్నం కాగలవనీ ఆ తీర్మానంలో హెచ్చరించారు. రాజకీయ తీర్మానాలను ఇవాళ సాయంత్రం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వానీ పత్రికలకు విడుదల చేశారు.

షేక్‌కు ఇష్టమయి కాశ్మీరులో స్థానిక బలం లేదనీ, రాష్ట్ర శాసనసభను విడిచి పెట్టి ఆయనలో సంప్రతింపులు జరపటం రాజ్యాంగబాహిరం అనీ, రాజకీయ నిజ్జత కాదనీ, ఆ తీర్మానం నిరసించింది. కాశ్మీర్‌కు ఇతోధిక స్వయంపాలనాధికారం ప్రతిపాదనదని పాకిస్తానుకు సన్నిహితం చేయటం, భారతకు దూరం చేయటమే అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. దేశ సమగ్రతకు విఘ్నమయిన, ఎట్టి నిర్ణయాన్నీ ప్రజలు సహించబోరనీ, ఆ తీర్మానంలో హెచ్చరించారు.

షేక్‌తో చర్చలు జరపటం కాశ్మీరు రాష్ట్రానికి సమాదకరమని శ్రీ అద్వానీ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు. 1953 నాటి పరిస్థితి అంటే కాలచక్రాన్ని వెనుకకి త్రిప్పటమే కాగలదని ఆయన అభివర్ణించారు. షేక్‌కు సదని కట్టబెడితే, ఆయన స్వతంత్ర కాశ్మీర్ సుల్తాన్ కాగలడని అన్నారు.

"నేను చేసింది తప్పేనని ఒప్పుకున్నాగా — యింకా ఎందుకు ప్రతిపక్షాల్లాగ అరిచి గోల చెయ్యడం !"

బెంగాల్ తాత్కాలిక గవర్నర్‌గా మిత్రా

కలకత్తా, సెప్టెంబరు 10: కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్. సి. మిత్రా నేడు పశ్చిమ బెంగాల్ తాత్కాలిక గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.

తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించనున్న శ్రీ చంద్రనారాయణ లాయక్ రాజభవన్‌లో ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

గవర్నర్ శ్రీ డయాస్ సెలవులో వెళ్లి నందున సెప్టెంబరు 10 నుంచి అక్టోబరు 5 వరకు శ్రీమిత్రాగవర్నర్‌గా వ్యవహరిస్తారు.

జగద్గురువులఆశీర్వాదంపొందిన ప్రధాని శ్రీమతిగాంధి

కాంచీపురం, సెప్టెంబరు 10: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు కాంచీపురం సమీపంలోని అన్నంపెర్కుం గ్రామానికి వెళ్లి కంచి కామకోటిపీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యులవారి ఆశీస్సులు పొందారు. ప్రధాని జగద్గురువుల సమక్షంలో ధ్యానం చేశారు. ఆయనలో దాదాపు గంటన్నర సేపు గడిపారు. ఆ సమయంలో ఇతరులెవరూ అక్కడకు రావడానికి అనుమతించలేదు.

81 సంవత్సరాల కంచి పీఠాధిపతి నెల రోజులుగా తాను అవలంబిస్తున్న మౌన వ్రతాన్ని ఒదిలి పెట్టి ప్రధానితో మాట్లాడారు. ఇది చాలా అరుదైన విషయమని, దేశ సంక్షేమానికి శుభసూచకమని ఆశ్రమవర్గాలవారు అభివర్ణించారు. జగద్గురువులు శ్రీ శంకరాచార్య, ప్రధాన మంత్రి హిందీలో సంభాషణ జరిపినట్లు ఆశ్రమ వర్గాలవారు చెప్పారు. తాటాకులు కప్పిన ఆశ్రమ ద్వారానికి అభిముఖంగా పున్న బావికి ఎదురుగా గల చిన్న బెంచిపై ఒకవైపు ప్రధానమంత్రి, మరొక వైపు శ్రీ శంకరాచార్య కూర్చున్నారు.

రాష్ట్రపతిగా పున్నప్పుడు శ్రీ వి. వి. గిరి తన సతీమణితో కలసి కొంతకాలం క్రితం ఇక్కడకు రావడం, ఆ సమయములో శ్రీ శంకరాచార్య తన మౌన వ్రతాన్ని విడనాడని విషయాన్ని గురించి ఈ సందర్భంగా ఆశ్రమ వర్గాల వారు ప్రస్తావించారు.

దోబూచులాడి పాలలో వేసిన కానిని అటుకులు, లేక మజ్జిగ మాత్రం తీసుకుంటూ, ఆ చిన్న పూరింటిలోనే గడిపే శంకరాచార్య, తన నివాసానికి ఎదురుగా పున్న చిన్న బావిని దాటి సాధారణంగా బయటకు రారు. ఆయనను చూడడానికి వచ్చే వారు కూడా ఆ బావిని దాటి లోపలకు రావడానికి అనుమతించరు.

జగద్గురు శంకరాచార్యతో సమావేశానంతరం ప్రధానమంత్రి నేరు ఆశ్రమానికి సమీపంలో గల చిన్న శివాలయాన్ని కూడా సందర్శించారు. అంతకు ముందు శ్రీమతి గాంధి కాంచీపురంలో శ్రీకామాక్షి దేవాలయాన్ని సందర్శించి, దైవారాధన చేశారు. ఆలయ మర్యాదలతో అక్కడ ఆమెకు స్వాగతం ఇవ్వబడింది. ఆమె సమక్షంలో ప్రత్యేకంగా పూజలు జరిపారు. ఆలయ ప్రధాన పూజారిదామాక్షి దేవికి అలంకరించిన శాలువ ఒకటి ప్రధానికి బహూకరించారు. ఆ ఆలయంలో ప్రధాని 15 నిమిషాలు గడిపారు. కాంచీపురం నుంచి తిన్నంపెర్కుం వరకు 10 కిలోమీటర్లు పొడువునా రహదారికి ఇరువైపులా నిలబడి ప్రజలు ప్రధానికి అభినందనలు తెలిపారు.

శాసనసభల ఆమోదానికి సిక్కిం బిల్లు పంపే ఏర్పాట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 : భారత సమాఖ్యలో సిక్కింకు సహరాజ్య ప్రతిపత్తి ఇచ్చేందుకు, పార్లమెంటు ఉభయ సభలలో సిక్కింకు ప్రాతినిధ్యం కల్పించేందుకుతెచ్చిన రాజ్యాంగ (35వ సవరణ) బిల్లును ధ్రువీకరణ నిమిత్తం రాష్ట్రాలకు పంపుతున్నదని తెలిసింది.

ఈ సవరణకు రాజ్యాంగంలోని 368 అధికరణం క్రింద దేశంలో 50 శాతం శాసన సభలు ఆమోదించవలసిన రాజ్యాంగ సవరణలలో ఎలాంటి సంబంధం లేకపోయినా, ఇది పార్లమెంటులో రాష్ట్రాల ప్రాతినిధ్యానికి సంబంధించిన విషయం కాబట్టి రాష్ట్రాల ధ్రువీకరణ అవసరమని వ్యాఖ్యానించే అవకాశం ఉన్నదనే భావంతో ఈ పని చేస్తున్నారు.

అవసరమైన సంఖ్యలో శాసన సభలు ధ్రువీకరించగానే, దీనిని రాష్ట్రపతికి సమర్పిస్తారు.

సవరించబడిన 368 అధికరణం క్రింద రాష్ట్రపతి అప్పుడు ఈ బిల్లుకు ఆమోదం తెలుపుతారు.

చోగ్యాల్ విమర్శ

కలకత్తా, సెప్టెంబరు 10 : భారతదేశం ఆర్థిక, రాజకీయ వ్యవస్థలో నేరుగా పాల్గొనే అవకాశం కల్పించవలసిందని సిక్కిం న్యాయాధిపతి అభ్యర్థన చేసిందన్న వాదానికి చట్ట రీత్యా ఎలాంటి ప్రాతిపదిక లేదని సిక్కిం చోగ్యాల్ విన్న వ్యాఖ్యానించారు.

ఈ విషయమై సిక్కిం ముఖ్యమంత్రి శ్రీ కాజీ లెండుప్‌దోర్జీ వద్దనుంచి సెప్టెంబరు 7 వ తేదీన అందిన ఒక టెలిగ్రామ్‌కు సమాధానమిస్తూ, "భారత దేశంలో దాదాపు విలీనాన్ని" కోరుతూ సిక్కిం శాసన సభ తీర్మానాలను ఆమోదించిందనీ, కాని అవి చెల్లవని చోగ్యాల్ అన్నారు.

ఈ తీర్మానాలు సిక్కిం ప్రభుత్వ చట్టం క్రింద అమలు లోకి వస్తున్నట్లు, చెబుతున్నారనీ, కాని ఖి జూలై 4 వ తేదీన ఆ చట్టం అమలులోకి వచ్చిన తరువాత ఆమోదించబడినవి కాదనీ ఆయన వివరించారు.

అయితే "భారత రాజకీయ సంస్థలలోను పార్లమెంటరీ వ్యవస్థలోనూ సిక్కిం ప్రజలు పాల్గొనేందుకు, ప్రాతినిధ్యం పొందేందుకు సిక్కిం ప్రభుత్వం ప్రయత్నించవచ్చునని" తాము ఆమోదించిన చట్టంలోని అంశాన్ని గూర్చి ఆయన ఎలాంటి వ్యాఖ్య చేయలేదు.

కాంగ్రెసుకు పోటీగా వామపక్షం: ఫెర్నాండెజ్ ప్రకటన

కొట్టాయం, సెప్టెంబరు 10: కాంగ్రెసు పార్టీకి ప్రత్యామ్నాయంగా ఒక తీవ్రమైన వామపక్షాన్ని ఏర్పాటు చేయటానికి సోషలిస్టు పార్టీ ప్రయత్నిస్తున్నదని కొద్ది నెలలో అది ఏర్పడగలదని ఆశిస్తున్నామని ఆ పార్టీ అధ్యక్షులు శ్రీ జార్జి ఫెర్నాండెజ్, గత రాత్రి ఇక్కడ ప్రకటించారు.

ప్రజలు దురుగుగా పాల్గొనిగట్టి పట్టరు. ఇచ్ఛినప్పుడే, యిట్టి ప్రయత్నాలు సఫలీకృతం కాగలదని ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు.

రైల్వే రక్షకదళంపై లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: రైల్వే రక్షక దళాన్ని "అపహరణ దళంగా" నిన్న లోక్‌సభలో ఆరోపించడం జరిగింది.

మాజీ మంత్రి శ్రీ భగవత్‌జా అబాద్ రైల్వేలలో పెద్దఎత్తున జరుగుతున్న అపహరణలను గురించి ప్రస్తావిస్తూ, రక్షణదళం సంఖ్య ఎంత ఎక్కువ ఉంటే, అపహరణ అంత ఎక్కువగా ఉంటోందని "ఈ దళం అపహరణ దళంగా" తయారయిందని అన్నారు.

రైల్వే ఆస్తుల దొంగతనాలు జరిగితే, రైల్వే రక్షకదళ సభ్యుల ఉద్యోగాలు పోతాయని వారికి స్పష్టం చేయాలని ఆయన అన్నారు.

ప్యాసెంజరు రైలుతో ఎరువులలారీ ఢీ: ఆర్గురికి గాయాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 10 : ఈవేళ మధ్యాహ్నం ఎరువులతో ఉన్న ఒక లారీ దక్షిణ మధ్య రైల్వే సికిందరాబాద్ డివిజను లోని పూనా—మన్మాడ్ మీటర్ గేజి సెక్షనులో— కర్మాడ్—చికల్ టాణా స్టేషనుల మధ్య మూసినేరుబడి ఉన్న ఒక లెవెల్ క్రాసింగ్ గేటును ఢీకొని, కాచిగూడా—మన్మాడ్ ప్యాసెంజర్ రైలు బండీలోకి దూసుకొని పోయిన ప్రమాదంలో ఆర్గురు ప్రయాణికులు గాయపడ్డారు. వారిలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని ఈ సాయంకాలం, రైల్వే ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెలిసింది.

ఆ రైలులో ప్రయాణం చేస్తున్న ఒక మిలిటరీ డాక్టరు గాయపడ్డవారికి ప్రథమ చికిత్స చేశారు. ఆ తర్వాత వారిని, అదే రైలు నందు; అపురంగాబాద్ తీసుకువెళ్లి అక్కడ ఆసుపత్రిలో చేర్చారు.

ప్రమాదస్థలానికి సికిందరాబాద్ నుంచి డివిజినల్ అధికారులుహుటాహుటిగా వెళ్లారు

తీవ్రంగా గాయపడ్డవారికి రు. 200, గాయపడిన ఇతరులకు రు. 100, దక్షిణ మధ్య రైల్వే సానుభూతిగా సహాయాన్ని ప్రకటించింది. లారీ డ్రయివరును అరెస్టు చేశారు. ప్రమాదం గురించి దర్యాప్తు జరుగుతున్నది.

'75 ఫిబ్రవరిలో మళ్లీ మధ్యంతర ఎన్నికలు: శ్రీ అద్వానీ జోస్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 10 : దేశ ఆర్థిక పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్న దుష్ట్యా, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి 1975 ఫిబ్రవరిలో మళ్లా లోక్ సభకు మధ్యంతర ఎన్నికలు జరిపే సూచనలు కనిపిస్తున్నాయని అఖిల భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వానీ ఈవేళ సాయంత్రం ఇక్కడ పేర్కొన్నారు.

జనసంఘం జాతీయ కార్యవర్గం తొలిరోజు సమావేశానంతరం శ్రీ అద్వానీ, పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ద్రవ్యోల్బణం, అధిక ధరలు పట్ల ప్రస్తుతం ఆర్థిక స్థితి, అధ్వాన్నం అయిందనీ, 1976 నాటికి ప్రభుత్వం అదుపు చేయలేని స్థితి ఏర్పడగలదనీ, అందువల్ల శ్రీమతి గాంధి ఈలోగానే లోక్‌సభకు, మధ్యంతర ఎన్నికలు పెట్టవచ్చనీ అన్నారు. 1971 మధ్యంతర ఎన్నికలు గురించి కూడా 1970 ఆగస్టులో తమ పార్టీ యీ విధంగా జోస్యం చెప్పిందని శ్రీ అద్వానీ గుర్తు చేశారు.

ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని అరికట్టటానికి ప్రభుత్వానికి పరిమిత విధానం మాత్రమే ఉందని ఆయన అన్నారు. 1976లో పరిస్థితి ప్రభుత్వం చేజారిపోగలదనీ, అందువల్ల అర్జంటుగా మధ్యంతర ఎన్నికలు జరిగే సూచనలు ఉన్నాయనీ శ్రీ అద్వానీ వివరించారు. హఠాత్తుగా ఎన్నికలు జరిపితే ప్రతిపక్షాలు పనరులు లేక, యిబ్బందులకు గురి కాగలవని పాలక పక్ష వ్యూహమని ఆయన చెప్పారు.

అయితే ఇట్టి సమాదాన్ని గమనించి, మధ్యంతర ఎన్నికలకు, సన్నద్ధం కావలసిందిగా తమ పార్టీ రాష్ట్ర శాఖలను అప్రమత్తం చేస్తున్నట్లు శ్రీ అద్వానీ చెప్పగలిగారు.

జనసంఘం జాతీయ కార్యవర్గం సమావేశాలు రేపు, ఎల్లుండి, కూడా ఇక్కడ గంధీపేటలోని, ఉస్మాన్‌సాగర్ అతిథి గృహములో జరుగనున్నాయి. రేపటి సమావేశంలో వర్తమాన ఆర్థిక పరిస్థితి దుర్లక్షణం, పరదేశి సంబంధించిన పరిణామాలు చర్చించబడగలవని శ్రీ అద్వానీ చెప్పారు.

—:o:—

కేరళలో మద్యనిషేధం యోచన లేదట

కొట్టాయం, సెప్టెంబరు 10 : విధాన నిర్ణయంగా కేరళలో సంపూర్ణ మద్యనిషేధం ప్రవేశపెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని రెవిన్యూమంత్రి శ్రీ టాపీజాన్ చెప్పారు.

కల్తీ సారాను అదుపు చేయడానికి గట్టి యంత్రాంగం లేనందే, మద్యనిషేధం విజయవంతం కాజాలదని ఆయన అన్నారు.

కృత్రిమ మూత్రపిండాల అమర్చు సౌకర్యం: కర్నూలుఆస్పత్రిలో ఏర్పాటు

కర్నూలు, సెప్టెంబరు 10 : కర్నూలు జనరల్ ఆసుపత్రి రు 1.2 లక్షల ఖర్చుతో కృత్రిమ మూత్రపిండాలను అమర్చేందుకు అవసరమైన ఏర్పాట్లను సౌకర్యాలను సమకూర్చటం ఒరుగుతున్నది.

స్థానిక రోటరీ క్లబ్, రాయలసీమ ప్రణాళిక, ఆర్థిక అభివృద్ధి బోర్డు సంయుక్తంగా యీ ప్రాజెక్టు ద్రవ్యాన్ని సమకూర్చుతున్నాయి.

రోటరీ క్లబ్బు రు 60 వేలు మామూలు చేయగా మరో రు 60 వేలు స్థానికులు, ప్రణాళిక అభివృద్ధి బోర్డు సంబంధాలు చేయనున్నదనీ, ఆ బోర్డు చైర్మన్ శ్రీ కె. వి. సంపత్ నిన్న క్లబ్బు సమావేశంలో ప్రకటించారు.

బెంగాల్ తాత్కాలిక గవర్నర్‌గా మిత్రా

కలకత్తా, సెప్టెంబరు 10: కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్. సి. మిత్రా నేడు పశ్చిమ బెంగాల్ తాత్కాలిక గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.

తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించనున్న శ్రీ చంద్రనారాయణ లాయక్ రాజభవన్‌లో ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

గవర్నర్ శ్రీ డయాస్ సెలవులో వెళ్లి నందున సెప్టెంబరు 10 నుంచి అక్టోబరు 5 వరకు శ్రీమిత్రాగవర్నర్‌గా వ్యవహరిస్తారు.

ఒరిస్సా ప్రభుత్వంచే బియ్యం దొంగ రవాణా దార్లపై కాల్పులకు ఉత్తర్వులు

భద్రపూర్, (గంజామ్), సెప్టెంబరు10: ఒరిస్సా రాష్ట్ర సరిహద్దుల వెలుపలకు బియ్యం దొంగ రవాణా అరికట్టాలనీ, ఆ విధంగా దొంగరవాణా చేసే వారిపై కాల్పులు జరపాలనీ, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లుగా ఒరిస్సా ఆర్థికమంత్రి శ్రీ బినాయక్ ఆచార్య తెలిపారు.

నిన్న చిక్కుడ జిల్లా అధికార్ల సమావేశానికి శ్రీ ఆచార్య అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ పంపిణీ యంత్రాంగం ద్వారా సప్లయిలను ఎక్కువగా జరిగేట్టు చేయటానికి కొంత మేరకి బియ్యం స్టాకులు సప్లయి చేయవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించటం జరిగింది అని శ్రీ ఆచార్య తెలియ జేశారు.

వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ భాగరదీ గోమాంగ్ సి. పి. ఐ. ఒరిస్సా రాష్ట్ర సమితి కార్యదర్శి, శాసన సభ్యుడు అయిన శ్రీ సదానందమహాంతీ యీ సమావేశానికిహాజరైనారు.

భారత-రష్యా సంబంధాల అభివృద్ధి: గ్రోమికో, స్వరణ్‌సింగ్ సంతృప్తి

మాస్కో, సెప్టెంబరు 10 : భారత విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ సోవియట్ విదేశాంగమంత్రి శ్రీఆండ్రీ గ్రోమికోతో అంతర్జాతీయసమస్యలను గూర్చి ద్విపక్ష సంబంధాలను గూర్చి రెండుసార్లు చర్చలు జరిపారు.

ఉభయదేశాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలకు అనువుగా చర్చలు అత్యంత స్నేహపూర్వకమైన వాతావరణంలో జరిగాయని ఒక ప్రతినిధి తెల్పారు.

నిన్న ఉదయం మూడు గంటల పాటు కొనసాగిన సమావేశంలో ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు సాధారణ చర్చ జరిపారు. మధ్యాహ్నం మరొక సమావేశం జరిగింది. శ్రీ స్వరణ్ సింగ్ గౌరవార్థం శ్రీగ్రోమికో విందునిచ్చారు.

విదేశాంగశాఖ కార్యాలయ భవనంలో జరిగిన ఈ విందు సందర్భంగా శ్రీ సింగ్ ముఖ్యులైన పలువురు అధికారులను కలుసుకున్నారు. నేడు ఆయన క్రెమ్‌లిన్‌లో ఉన్నతస్థాయి సమావేశాలు జరుపవచ్చు.

నిన్న ఉదయం జరిగిన సమావేశంలో ఉభయ దేశాల మంత్రులు ద్విపక్ష సంబంధాల అభివృద్ధి ప్రగతిపట్ల సంతృప్తి ప్రకటించారు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధినేత శ్రీ లియొనిడ్ బ్రెజ్నేవ్ గత సంవత్సరం భారత దేశంలో జరిపిన పర్యటన ఫలితంగా ద్విపక్ష సహకారం మరింత బలపడినట్లు వారు గ్రహించారు.

—:o:—

ఎన్నికల పొత్తు: నిర్ణయాలకు అదును రాలేదని ప్రధాని వెల్లడి

మద్రాసు, సెప్టెంబరు 10: ఎన్నికలలో ఎలాంటి పొత్తులు కుదుర్చుకోవాలో నిర్ణయించుకునే సమయం ఇంకా రాలేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ అన్నారు.

అధ్యక్షపదవికాత్తు ఎన్నికలు ఇంకా చాలా దూరంలో ఉన్నాయి" అని కూడా ఆమె అన్నారు.

ఎవరు ఏ పార్టీలో చేరుతారు, ఏ పార్టీలు దగ్గరకు వస్తాయి అనే విషయాలపై తమ పార్టీ సభ్యులు చాలా కొంతమంది వూహాగానం చేస్తున్నట్లుగా కనిపిస్తున్నదనీ, ఇది దిష్టారమైన ప్రయోజనా లమకు తోస్తాయని ప్రధానమంత్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

"కొన్ని పార్టీల వారు, వర్గాల వారు మా వైపు ఎన్ని సమస్యలు చేస్తున్నా, మేము వారలు చేసినట్లుగా చెబుతున్నా, కాంగ్రెసు చేరదలచుకున్నారు. అయితే ఇది నిజంగా ముఖ్యమైన విషయం కాదు. మనం మన వాగ్దానాలను అమలు చేయడానికి ఎంతటి స్థిర సంకల్పంతో ఉన్నామన్నదే ముఖ్యం." అని కూడా ఆమె తెల్పారు.

శ్రీనగర్ సమీపంలో బాష్పవాయువు ప్రయోగం

శ్రీనగర్, సెప్టెంబరు 10 : నిన్న ఇక్కడకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కంగన్ వద్ద సంఘర్షణకు దిగిన రెండు ప్రత్యర్థి వర్గాలను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీ ఛార్జి చేసి, బాష్పవాయువు ప్రయోగించారు. ఈ రెండు వర్గాలు అవామీ కార్యాచరణసంఘం, ప్లెబిసైట్ ఫ్రంట్‌లకు చెందినవని తెలుస్తున్నది.

అవామీ కార్యాచరణ సంఘం అధ్యక్షుడు మవులానా ఫరూక్ ప్రసంగిస్తున్న సభను చెదరగొట్టడానికి ఒక వర్గంవారు ప్రయత్నించినప్పుడు ఈ సంఘర్షణ జరిగింది.

పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి, లాఠీఛార్జీ జరిపి పరిస్థితిని అదుపులోకితెచ్చారు. తర్వాత శ్రీ మవులానా తన ఉపన్యాసం కొనసాగిస్తూ గూండా చర్యలను తమ పార్టీ సహించదని అన్నారు.

శ్రీ జెత్తి జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెత్తి నేడు 62 వ జన్మదినోత్సవం జరుపుకున్నారు. రాష్ట్రపతి శ్రీ ఫఖరుద్దీన్ ప్రభృతులు నేడు జెత్తిని కలుసుకొని తమ శుభాకాంక్షలు అందజేశారు.

ఉప్పుటేరువాగు నీటిలో ఆరుగురి దుర్మరణం

హైదరాబాదు, సెప్టెంబరు 10 : గత శనివారంనాడు ప్రకాశం జిల్లా కందుకూరు తాలూకాలోని సింకమ్మపేట గ్రామం సమీపంలో ఉప్పుటేరువాగులో ఆరుగురువ్యక్తులు కొట్టుకొనిపోయారని నిన్నరాత్రి ఇక్కడకు అందిన పోలీస్ సమాచారంవల్ల తెలుస్తున్నది.

పదిమంది తాపీపనివారు ఈ వాగును దాటుతుండగా, భారీ వర్షాల కారణంగా ఈ వాగు ఆకస్మాత్తుగా పొంగినదని, ఆరుగురు నీటిలో కొట్టుకొని పోగా, మిగతా నలుగురు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకొనగలిగారని తెలుస్తున్నది.

నీటిలో కొట్టుకుపోయిన ఆరుగురి భౌతికకాయాలు నిన్న లభ్యమయ్యాయి.

బొంబాయి సంస్థపై సి. బి. ఐ. దర్యాప్తు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: ఒక బొంబాయి సంస్థ దిగుమతి చేసుకున్న లాగి కడ్డీలు బ్లాక్ కడ్డీలు తుర్కినియోగం ఆరోపణ పై సి. బి. ఐ. దర్యాప్తు పూర్తి అయిందని, ఈ సంస్థ చేసిన నేరానికి శిక్ష ఖరారు చేసి నట్లు సి. బి. ఐ. ప్రకటించింది.

మార్కిస్టు సభ్యుడు శ్రీ నిరద్ ఘోష్ ప్రభృతులు కిందటేడు ఈ సమస్యను సభలో ప్రస్తావించగా దర్యాప్తు పూర్తి అయ్యాక సభకు సమాచారం అందజేయగలమని ప్రభుత్వం తరఫున వాగ్దానం చేయడం జరిగింది.

ఇప్పుడు ఈ విషయాన్ని ప్రభుత్వం లేవనెత్తిన నర్మలు వివరిస్తూ సభలో ఒక పత్రం ప్రవేశపెట్టబడింది.

గుప్తధనం, అక్రమ నిల్వల అదుపునకు మరింతవిస్తృతంగాదాడులు: రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 : గుప్తధనం అక్రమ నిల్వలను వెలికి తీసే దాడులు మరింతగా పెంపొందించడం జరుగుతుందని ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

పట్టీలపై పన్ను విధింపు బిల్లు మీద చర్చకు సమాధానమిస్తూ మంత్రి పై విధంగా అన్నారు. మంత్రి సమాధానం అనంతరం సభ వారు బిల్లును ఆమోదించారు.

స్టేట్ బ్యాంకు, జాతీయం చేయబడిన బ్యాంకులు ఇచ్చే బుణాలపై వసూలు చేసే వడ్డీలపై పన్ను విధించడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

గుప్తధనం, అక్రమ నిల్వల వంటి అక్రమ చర్యలను అదాయం పన్ను వసూలు శాఖ వంటి సదస్థల ద్వారా అదుపు చేయవలసి ఉన్నదని మంత్రి అన్నారు.

జాతీయం చేయబడిన బ్యాంకుల నిర్వహణ స్థితి ఇంకా మెరుగుపడే అవకాశం కలదని తాను అంగీకరిస్తున్నానని, కాని జాతీయబ్యాంకు ఏమి చేయడం లేదని చెప్పడం సక్రమం కాదని శ్రీ గణేశ్ అన్నారు.

జాతీయం చేయబడిన బ్యాంకులు వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించలేక పోవచ్చునని, కాని వారుకొంత కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ బిల్లును లోక్‌సభ ఇదివరకే ఆమోదించింది. దీనివల్ల ప్రస్తుత సంవత్సరంలో 25 కోట్ల రూపాయలు ఆదాయం అభించవచ్చునని భావించబడుతున్నది.

శ్రీ కల్యాణ్‌రాయ్ (సి.క) అంతకు ముందు బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ, ఈ బ్యాంకుల పాలకవర్గాలను గుర్తు సంస్థల అధిపతులు లేక వారి ఏజంట్లతో ప్రభుత్వం నింపివేస్తున్నదని ఆరోపించారు.

శ్రీ ఎస్. ఎన్. సిసోడియా (కాం) మాట్లాడుతూ సహకార బ్యాంకులను ఈ బిల్లు నిబంధనల నుంచి మినహాయించాలని కోరారు.

తిరుపతి హాస్టల్‌లో భోజనం: 100 మంది విద్యార్థులకు అస్వస్థత

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 10 : తిరుపతిలోని సంక్షేమ హాస్టల్‌లోని సుమారు వందమంది విద్యార్థులు నిన్న మధ్యాహ్నం భోజనంచేసిన తర్వాత వాంతులు చేసుకున్నారు. వారికి ఎస్. వి. ఆర్. ఆర్. ఆసుపత్రిలో చికిత్సచేసి, పంపివేశారు. వారిప్పుడు కుశలంగానే ఉన్నారని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఫోర్డ్‌కు కాంగ్రెస్‌తోగల సంబంధాలు దెబ్బతినేసూచన

వాషింగ్టన్, సెప్టెంబరు 10 : అమెరికా అధ్యక్షుడు జెరాల్డ్‌ఫోర్డ్ నిన్న పిట్స్‌బర్గ్ వెళ్లినప్పుడు, వందలాదిమంది ప్రజలుఆయన పట్ల వ్యతిరేక ప్రదర్శన చేశారు. మాజీ అధ్యక్షుడు నిక్సన్‌కు శ్రీ ఫోర్డ్ క్షమాభిక్ష ఇవ్వడాన్ని వీరు వ్యతిరేకిస్తూ, ఈ చర్యవల్ల న్యాయం చచ్చిపోయిందని నినాదాలు చేశారు.

పట్టణాలలో రవాణా సమస్యకు సంబంధించిన సమావేశంలో ప్రసంగించేందుకు శ్రీ ఫోర్డ్ నిన్న పిట్స్‌బర్గ్ వెళ్లారు. ఆయనమకాం చేసిన హోటల్ ముందు ఈ ప్రదర్శన జరిగింది. శ్రీ నిక్సన్‌కు క్షమాభిక్ష ఇచ్చిన తర్వాత శ్రీ ఫోర్డ్ బహిరంగంగా కనిపించడం యిదే ప్రథమం. అయితే శ్రీ ఫోర్డ్ రాకకట్ల హర్షం తెలపే నినాదాలతో ఈప్రదర్శకుల నినాదాలు అంతగా వినబడలేదు.

శ్రీ ఫోర్డ్ చర్యవల్ల కాంగ్రెస్‌లో కూడా వ్యతిరేకత వ్యక్తమైంది. ఆర్థిక నిపుణులు, బ్యాంకర్లు, కాంగ్రెసు న్యాయ పరిశీలక సంఘ సభ్యులు కూడా శ్రీ ఫోర్డ్ చర్యను విమర్శించారు. శ్రీ నిక్సన్‌పై అభిశంసన కార్యక్రమాన్ని పునఃప్రారంభించాలనీ, ఇదొక్కటే కాంగ్రెసుకు మార్మాంతరమనీకాంగ్రెసున్యాయ శాస్త్ర పరిశీలక సంఘంలోని కొందరుసభ్యులు అన్నారు. అయితే వాటర్‌గేట్ కేసులో ప్రత్యేక ప్రాసిక్యూటర్ లియోన్‌జవర్స్కి మాత్రం శ్ర

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామసం. అధికఖాద్రపద బ. దశమి:

1974వ సం. సెప్టెంబరు 11 బుధవారం బుధ: బ. దశమి: రా. 12.43. ఆర్ద్ర: సా. 4.06. వర్జ్యం: రా. 3.09 మొదలు 4.37 వరకు.

1974వ సం. సెప్టెంబరు 12 గురువారం గురు: బ. ఏకాదశి: రా. 9.53, పునర్వసు: వ. 2.13, వర్జ్యం: రా. 9.27 మొదలు 10.54 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
పరులకు పని సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల్ కిల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామసం. అధికఖాద్రపద బ. దశమి: బుధవారం

సిమెంటు కొరత

—:o:—

దేశంలో సిమెంటు కొరత తీవ్రంగా ఉందని అంగీకరించని వారు ఉండరు. ఈ కొరత తీవ్రతను గుర్తించే ప్రభుత్వం కొన్ని రకాల కట్టడాలలో సిమెంటు వాడకం నిలుపుదల తీర్మానించింది. కొత్త (నివాసానికి) హోటళ్లు, రెస్టారెంట్లు, షాపులు, సినీమా హాళ్లు, కార్యాలయాలు, రోడ్లు (అరివడకకి) ప్లాటు ఫారములు మొదలయిన వాటికి సిమెంటు ఒక సంవత్సరందాకా దొరకదట. కాని, మేలురకం (నివాసానికి) "ఎపార్ట్ మెంటు"ల విషయంలో సిమెంటు పాడుపు అక్కరలేదని ప్రభుత్వం విధానం అంగీకరిస్తున్నదని కొందరు పమర్శిస్తున్నారు. అంతేకాక, మొత్తం సిమెంటు ఉత్పత్తిలో 70 శాతం కేంద్ర ప్రభుత్వానికే కేటాయించబడుతోంది. మిగిలిన 30 శాతంలో 6 శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పినట్లు పంపిణీ చెయ్యబడాలి. అధికారంలో ఉన్నవారు పొదుపు ఉద్యమం తమతోనే మొదలుకాగలదని గుర్తిస్తే తప్ప ఇటీవల విధించిన నిషేధాలు అంతగా పనిచెయ్యవన్న విమర్శ సబబుగానే కనిపిస్తుంది. సిమెంటు ఉత్పత్తి పెంచటానికి ఏర్పాట్లు కొన్ని 1969-72లో జరిగాయి. 1972 లో కర్మాగారాలు సుమారు 197.6 లక్షల మెట్రిక్ టన్నుల సిమెంటు తయారు చెయ్యగల శక్తి కలిగిఉన్నాయి కాని వాస్తవానికి తయారయిన మొత్తం 149.5 ల. మె. టు. లు. మాత్రమే. గత రెండు మూడు సంవత్సరాలలోనే ప్రభుత్వం వాడే సిమెంటు మొత్తం ఉత్పత్తిలో 60శాతానికి పెరిగింది. అంటే, ఒకవయిపు ఉత్పత్తి అంతగా అభివృద్ధి కాకపోగా వాడకం పెరిగిందన్నమాట. సిమెంటు ధరలు బాగా పెరిగిపోవటంలో ఆశ్చర్యంలేదు. కరెంటు, వాగనుల కొరతలు ఈ పరిశ్రమని పీడిస్తున్నాయి. కంట్రోలుధరలు కొంచెం మందంగానే ఎక్కువకావటంవలన సిమెంటు "స్వేచ్ఛావిపణి"లో చాలా అధిక ధరలకి అమ్ముడు పోతోంది. అభివృద్ధి చెందని ఎన్నోదేశాలలోనే ఈ వస్తువు వెలలు భారతదేశంలో వెలలకన్నా చాలాఎక్కువగాఉన్నాయి కనుక ఇక్కడ కూడా వాస్తవిక దృష్టితో కొత్తవెలలని నిర్ణయించాలని కొందరు వాదిస్తారు.తక్కిన విషయాలు ఎన్నిటిలోనో వలెనే సిమెంటు విషయంలో కూడా ప్రభుత్వం దూరదృష్టితో వ్యవహరించటం లేదనిపిస్తుంది. గృహ నిర్మాణం ఇంత అసంతృప్తికరంగా ఉన్నప్పుడు ప్రభుత్వం కార్యాలయాలు ఎన్నో భారతదేశంలోని పరిస్థితులతో సంబంధంలేని పద్ధతిలో నిర్మించబడటం కూడా ఎబ్బెట్టుగా కనిపించక మానదు.

శ్రీలంక వైఖరి మార్చడానికి చేసినకృషిలో భుట్టోవైఫల్యం

కొలంబో, సెప్టెంబరు 10 భారతదేశానికి వ్యతిరేకంగా శ్రీలంక వైఖరిని మార్చాలని పాకిస్తాన్ ప్రధాని చేసిన ప్రయత్నంవిఫలమైనట్లు కనిపిస్తున్నదని పి. టి. ఐ.ప్రత్యేక విలేకరి తెలియ జేస్తున్నారు.

పాకిస్తాన్‌లో శ్రీమతి బండారనాయకే పర్యటన అనంతరం ఏడుదల అయిననపిష్టి ప్రకటనమబట్టి, భారత్, పాకిస్తాన్‌సంబంధాలకు సంబంధించిన సమస్యలపై శ్రీలంక ప్రధాని ఎలాంటిఅభిప్రాయాన్ని వ్యక్తంచేయాలేదని స్పష్టం అవుతున్నదని ఇక్కడిదవుళ్ళ పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీలంక గతంలో పాకిస్తాన్‌కు అనుకూల వైఖరిని అవలంబించేదికాని గత ఏడాదిన్నరగా భారత, పాకిస్తాన్ మధ్య గల వివాదాస్పద సమస్యలపై శ్రీలంక తన పాత వైఖరిని విడనాడి, ఉపఖండంలోని మూడు దేశాలతోను సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవాలని చూస్తోంది.

భారత పాకిస్తాన్ సంబంధాలపై శ్రీమతి బండారనాయకేకు శ్రీ భుట్టో చెప్పిన విషయాలుతప్ప వాటిపై శ్రీమతి బండారనాయకే అభిప్రాయాలేవీ, సమిష్టి ప్రకటనలోలేవని పరిశీలకులు పేర్కొంటున్నారు. దక్షిణాసియాను అణుశక్తి రహితమండలం చేయాలని సమితిలో తాము ప్రతిపాదించనున్నట్లు శ్రీ భుట్టో తెలిపిన విషయంపై కూడా శ్రీమతి బండారనాయకే ఏవీ చెప్పలేదనీ కూడా పీరు పేర్కొన్నారు.

—:o:—

హర్యానా ఉద్యోగుల డి. ఎ. హెచ్చింపు

చండీఘర్, సెప్టెంబరు 10 : హర్యానా ప్రభుత్వం తన ఉద్యోగుల కరువుభత్యాన్ని పెంచనున్నట్లు నిన్న ప్రకటించింది. దీని ప్రకారం రు. 300 వరకు జీతం గలవారికి 4 శాతం డి. ఎ. పెరుగుతుంది. రు 301 నుంచి రు. 1200 వరకు జీతాలు పొందే వారికి మూడు శాతం డి. ఎ. పెరుగుతుంది. అంటే వీరికి నెలకు కనీసం డి. ఎ. రు 60, గరిష్ట డి.ఎ. రు 135 గా ఉంటుంది. ఈ పెరుగుదలగత ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి వస్తుంది.

ఇటీవల కేంద్రం జారీచేసిన నిర్బంధ డిపాజిట్ లాన్సెన్సుకు లోబడి ఈ హెచ్చింపు డి. ఎ. చెల్లిస్తారు. రు 1200 కున్నబడిన ఉద్యోగులకు కూడా డి. ఎ. సు పెంచారు.

దిగుమతి లైసెన్సుల కుంభకోణంపై పార్లమెంటరీ దర్యాప్తునకు ప్రతిపక్షాల తీర్మానం: లోక్‌సభ తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 : దిగుమతి లైసెన్సుల కుంభకోణంపై పార్లమెంటు సంఘం ద్వారా దర్యాప్తు జరిపించాలని కోరుతూ నిన్న లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రతిపాదించిన తీర్మానం 179—34 వోట్ల తేడాతో వీగిపోయింది.

ఈ తీర్మానంపై చర్చ ముగిసి దాదాపు అర్ధరాత్రి సమీపిస్తున్నప్పుడు వోటింగ్ జరిగింది.

ఈ తీర్మానాన్ని వోటింగ్‌కు పెట్టే ముందు దేశీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ మాట్లాడుతూ పార్లమెంటరీ దర్యాప్తును ఆమోదిస్తే, అదే సంప్రదాయముగా మారుతుందని, అప్పుడిక మనం జేసే తాంతం విచారించవలసి వస్తుందన్నారు.

ఈ దిగుమతి లైసెన్సుల విలువ కోటి రూపాయలకు మించి ఉన్నదని శ్రీ జ్యోతిర్మయి బాసు చెప్పారని, యూనాస్ సంస్థలకు మంజూరు చేసిన ఈ లైసెన్సుల వ్యవహారములో దొంగ సంతకాలు, కుట్ర, మోసం వంటి ఆరోపణలు కలవని, సి.బి.ఐ. దర్యాప్తు ముగిసిన తరువాత తీసుకోదగు చర్యపై నిర్ణయాలు గైకొనడానికి ప్రభుత్వము సరళ పార్లమెంటు ముందుకు రాగలదని ఆయన తెలిపారు.

ఏడున్నర గంటలపాటు జరిగిన సుదీర్ఘమైన చర్చను శ్రీ వాజపాయ్ ముగిస్తూ, ఇలా అన్నారు:

"మీకు ఉన్న మెజారిటీతో పార్లమెంటరీ దర్యాప్తును నిరాకరించవచ్చును. కాని దేశంలో ప్రజలను మాత్రం ఒప్పించలేరు."

పార్లమెంటరీ సంఘం దర్యాప్తు నిష్పాక్షికంగా ఉండదని, రాజకీయ కారణాలతో నిర్మాణయిందబడుతుందని, అందువల్ల ఇలాంటి దర్యాప్తును తాము వ్యతిరేకిస్తున్నామని కాంగ్రెసు సభ్యులు చర్చ సందర్భములో చెప్పారు.

సి.బి.ఐ. దర్యాప్తు నిష్పాక్షికంగా ఉండదని శ్రీ వాజపాయ్ నాయకత్వాన ప్రతిపక్ష సభ్యులు నవాలు చేశారు. మంత్రులకు సంబంధం ఉన్న కుంభకోణంలో సమగ్రంగా దర్యాప్తు జరిపే అధికారాలు సి.బి.ఐ.కి లేవని వీరు అన్నారు.

మంత్రి ఎల్.ఎన్. మిశ్రాకు ఈ వ్యవహారంలో సంబంధం గలదని శ్రీ వాజపాయ్ ఆరోపించారు

ప్రస్తుతం సి.బి.ఐ. దర్యాప్తు పూర్తి అయిన తర్వాతనే మంత్రులపై దర్యాప్తు జరిపే ప్రశ్న తలయెత్తగలదని దేశీయాంగ మంత్రి చెప్పారు.

ఈ లైసెన్సుల వ్యవహారాన్ని గత ఏప్రిల్‌లో వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి.పి. చటోపాధ్యాయ కేబినెట్ సెక్రెటేరియట్ పరిశీలనకు పంపిన తరువాత కొంత కాలానికి సి.బి.ఐ. దర్యాప్తు ప్రారంభమైనదని, ఆయన ప్రకటించారు.

సిఫారసు పత్రంలోని మీ సంతకం మీదేనా అని మాత్రమే శ్రీ తుల్‌మోహన్‌రామ్‌ను అడుగగా అవునని ఆయన తెలిపారని, ఇతర ఎం. పి. ల సంతకాల విషయాన్ని గురించి ఆయనను అడుగలేదని, కాని మిగతా 20 మంది యితర ఎం. పి. లను విడివిడిగా అడిగినప్పుడు ఆ సంతకాలు తమవి కాదని, వారు చెప్పారని దీక్షిత్ తెలియజేశారు.

ఆ వ్యాపార సంస్థల వద్ద లక్షా అయిదు వేల రూపాయల పారితోషికం తీసుకున్నారా అని కూడా శ్రీ తుల్‌మోహన్‌రామ్‌ను అడగలేదని ఆయన చెప్పారు.

అప్పుడు శ్రీ వాజపాయ్ లేచి దిన్నిబట్టీ సి.బి.ఐ. దర్యాప్తు జరుపుతున్న తీరు వెల్లడవుతోందని, తుల్‌మోహన్‌రామ్‌ను కూడా కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.

వాణిజ్యమంత్రి వివరణ

వాణిజ్య శాఖామంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ మాట్లాడుతూ ఈ వ్యవహారంలో పేర్కొనబడిన సంస్థలు ఏదీకూడా అవాంఛనీయ సంస్థలు జాబితాలోనివికావని, చెప్పారు. ఆ సంస్థలు పనిచేస్తూనే వున్నాయని ఆయన అన్నారు.

అదనంగా ప్రత్యేకమయిన లైసెన్సులను పొందడానికి యూనాం, మాహే దిగుమతిదారులు ఏ విధంగా కృషి చేసింది ఆయన వివరిస్తూ వీరిలో కొందరు ఢిల్లీ హైకోర్టులో రిట్‌లు కూడా వేశారని, రిట్‌లు విచారణలో వున్న సమయంలో ఒక నిర్ణయం తీసుకోవడం ప్రభుత్వానికి సాధ్యంకాలేదని, రిట్‌లు ఉపసంహరించబడిన తరువాత, ప్రభుత్వం ఈ సంస్థలకు లైసెన్సుల మంజూరును తిరస్కరించడం న్యాయ సూత్రాలకు ఎంత వరకు అనుగుణమన్న విషయాన్ని పునః పరిశీలించనదని ఆయన తెలిపారు.

యానాం, మాహే దిగుమతిదారులకు కొంత అన్యాయం జరిగినట్లు ప్రభుత్వం అభిప్రాయ పడిందన్నారు.

యానాం సంస్థ తరపున రాయబారం వచ్చిన శ్రీ వి. పి. నాయక్ మూడవ లోక్‌సభలో సభ్యుడని శ్రీ చటోపాధ్యాయ చెప్పినప్పుడు సభలో కొంత కలకలం విన్పించింది.

లోక్‌సభవారు,దిగుమతి లైసెన్సు కుంభకోణంపై 11 మందిసభ్యులతోకూడిన పార్లమెంటరీసంఘం దర్యాప్తు జరపాలని కోరుతూ శ్రీ వి. బి. వాజ్‌పాయి తెచ్చిన తీర్మానంపై చర్చను ఈ సాయంకాలం 4 గంటలకు ప్రారంభించారు.

వాజ్‌పాయ్ ఆరోపణ

దిగుమతి లైసెన్సుల కుంభకోణానికి ప్రధాన సూత్రధారుడు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాయేనని నిన్న లోక్‌సభలో జనసంఘ నాయకుడు శ్రీ ఎ. బి. వాజపాయ్ ఆరోపించారు.

ఈ దిగుమతి లైసెన్సుల కుంభకోణం బయటపడి లోక్‌సభలో గత 15 రోజులుగా రభస జరుగుతోంది.

11 మంది పార్లమెంటు సభ్యులుగల క్రమిటీద్వారా ఈ కుంభకోణంపై దర్యాప్తు జరిపించాలని కోరుతూ శ్రీ వాజపాయ్ తీర్మానం ప్రతిపాదించారు.

పుదుచ్చేరి, కరైకాల్, యానాంలలో ఆరు సంస్థలకు దిగుమతి లైసెన్సులు ఇవ్వబడినవి. మాజీ ఎమ్. పి. లు 21 మంది సంతకాలతో ఒక మెమొరాండం ప్రభుత్వానికి 1972 లో సమర్పించబడింది. దిగుమతి లైసెన్సులు ఇవ్వాలని వారు సిఫారసు చేశారు. అయితే చాలామంది సంతకందారులు అని తమ సంతకాలుకాదని ఇప్పుడు నిరాకరించారు.

1972 లో విదేశ వాణిజ్య శాఖమంత్రిగా వున్న శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకు శ్రీ తుల్ మోహన్‌రామ్ అనే ఎమ్. పి. తో సన్నిహిత సంబంధాలు వున్నవని సిఫారసు పత్రంలోని తన సంతకం తనదేనని ఈ ఎమ్. పి. ఒక్కరే అంగీకరించారని, ఆయన శ్రీ మిశ్రా తండ్రి స్మారకార్థం బీహారులోని తమ స్వగ్రామమైన సహర్సాలో ఒక పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నారని వాజపాయ్ పేర్కొన్నారు

శ్రీ ఎల్. ఎన్. మిశ్రా అమోదంతోనే సిఫారసుల పత్రం తయారు చేయబడిందని ఆయన ఆలోపించారు.

శ్రీ వాజపాయ్ ఇంకా ఇలా అన్నారు :

ఈ దిగుమతి లైసెన్సుల కుంభకోణంపై సి. బి. ఐ. దర్యాప్తును నేను వ్యతిరేకిస్తున్నాను.

సి. బి. ఐ. ప్రభుత్వ సంస్థ. ఈ కుంభకోణంలో సంబంధంగల పలుకుబడిగల వ్యక్తులకు, వారిని ఏవిధంగానైన సరే కాపాడదలచిన మరింత పలుకుబడిగల వారికి అనుకూలంగానే ఈ సి. బి. ఐ. దర్యాప్తు జరుపుతుంది. అంతేగాక మాజీ సి. బి. ఐ. అధికారి శ్రీ దర్బారి ఇప్పుడు రైల్వే మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్నారు. పైగా ప్రధాన మంత్రి తనమంత్రివర్గ సహచరుడైన శ్రీ మిశ్రాను కాపాడదలచారు.

ప్రధానమంత్రి ఇటీవల అంబాలాలో ప్రసంగిస్తూ ప్రతిపక్షాలకు నలుగురు అవినీతిపరులే కనబడుతున్నారని వారు— తాను, తన కుమారుడు, బన్సీలాల్, ఎమ్. ఎన్. మిశ్రాలని చెప్పారు. దీన్ని బట్టి శ్రీ మిశ్రా ఆమెకు ఎంత సన్నిహితుడో అర్థమవుతోంది. కాబట్టి ఈ కుంభకోణంపై ధర్యాప్తు జరిపే ధైర్యం సి. బి. ఐ. కి వుండదని నేను భావిస్తున్నాను.

సి. బి. ఐ. కి ప్రస్తుతం శ్రీ డి. సేన్ అనే వ్యక్తి ప్రధానాధికారి. ప్రధానమంత్రికి చేసిన సేవలకు ప్రతిఫలంగా ఆయన పదవీ కాలం పొడిగించబడింది.

మరో 'వాటర్ గేట్'

ఈ లైసెన్సుల కుంభకోణాన్ని మరో 'వాటర్'గేట్' కుంభకోణంతో పోల్చవచ్చు. వాటర్‌గేట్ వ్యవహారం అమెరికన్ ప్రజాస్వామ్య వ్యవస్థకు గల బలాన్ని, అదే సమయంలో దానిలోని బలహీనతలను కూడా వెల్లడించింది. కాని ఈ లైసెన్సుల కుంభకోణం మన ప్రజాస్వామ్యంలోని బలహీనతలను వెల్లడిస్తున్నది.

ఈ లైసెన్సులు శాస్త్రీయ, వైద్య, శస్త్ర చికిత్స పరికరాలకు, మోటారు వాహనాల విడిభాగాలకు, విస్కీ, బ్రాందీలకు సంబంధించినవి.

శ్రీ మిశ్రాసంచి వాణిజ్యశాఖను తీసుకున్న శ్రీ డి. పి. చటోపాధ్యాయ ఇటీవల పార్లమెంటులో ఒక ప్రకటనచేస్తూ నియమ, నిబంధనలకు అనుగుణంగానే ఈ లైసెన్సులు ఇవ్వబడినట్లు చెప్పారు. అలాంటప్పుడు సిఫారసు పత్రంమీద సంతకాలు చేసినవారు ఆ సంతకాలు తమవికావని ఎందుకు ప్రకటించారు ?

ఈ దిగుమతి లైసెన్సుల వ్యవహారంలో 'హీరో'గా శ్రీ తుల్‌మోహన్‌రామ్‌ను నేను పేర్కొంటున్నాను. సిఫారసు చేయడానికని ఈయన అక్షరాలా అయిదువేల రూపాయలు లంచం తీసుకున్నట్లు ఆరోపణ వచ్చింది.

ఎల్. ఎన్. మిశ్రా మంత్రిత్వ శాఖలు మారాయి. దిగుమతి లైసెన్సులు మంజూరు చేసే శాఖ మారి ఇప్పుడు రైల్వే వ్యాగన్లు కేటాయించేశాఖ వచ్చింది. కాని ఈయనకు తుల్ మోహన్‌రామ్‌తో గల సంబంధాలు మాత్రం మారలేదు.

తుల్‌మోహన్‌రామ్‌పై అనేక ఆరోపణలు వచ్చాయి. రాజస్థాన్‌లో ఒక ఉప్పు కేంద్రానికి రైల్వే వ్యాగన్లు సరఫరా కావ డంలోను, ఒక వ్యాపారికి వసనతి ఏజన్సీ ఇప్పించడంలోను ఈయన పాత్ర వున్నది. సహర్సాలోని ఒక ప్లాటు రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఈయనపై కొన్ని ఆరోపణలు వచ్చాయి.

లైసెన్సుల కుంభకోణంపై పార్లమెంటరీ సంఘం దర్యాప్తు జరపాలని ప్రతిపక్షాల వారే కోరడంలేదు. కొందరు కాంగ్రెసు సభ్యులు కూడా ఈ విషయమై ప్రధాన మంత్రికి లేఖ వ్రాశారు.

అన్ని వాస్తవాలు పార్లమెంటరీ సంఘం దర్యాప్తుద్వారానే వెలుగులోకి రాగలవని ప్రజాభిప్రాయంతోపాటు పత్రికలు కూడా నూచించాయి.

ఈ సందర్భంలో 1951 లో జరిగిన ఒక ఉదంతాన్ని సభవారికి గుర్తు చేయదలచాను. అప్పుడు ఒక కాంగ్రెసు సభ్యుడైన శ్రీ ముద్గల్ అనే ఆయనపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పార్లమెంటరీ సంఘంద్వారా దర్యాప్తు జరిపించారు. ఆ సంఘానికి పూర్తి అధికారమివ్వారు. ఇప్పటి ప్రభుత్వం ఈ కుంభకోణంలో పార్లమెంటరీ సంఘంద్వారా దర్యాప్తు జరిపించడానికి ఎందుకు భయపడుతున్నది?"

యాదవ్ సమర్థన

కాంగ్రెసు సభ్యుడు శ్రీ చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ దిగుమతి లైసెన్సులను మంజూరు చేయడంలో నిబంధనలు ఉల్లంఘించబడలేదని అన్నారు. పైగా ఆ వ్యాపార సంస్థలు చాలా కాలంనుంచి సరకులను దిగుమతి చేసుకుంటున్నవేనని వాటిపై ఎలాంటి ఆరోపణలు రాలేదని, వాటికి చాలా కాలంనుంచి అన్యాయం జరిగినట్లు సమాచారం చేరిందని ఇక శ్రీ వాజపాయ్ ఒక ఎమ్. పి. పై ప్రత్యేకించి కొన్ని ఆరోపణలు చేశారు కాబట్టి ఆ ఎమ్. పి. తన అభిప్రాయాలు ప్రకటించే అవకాశం కలిగించాలని కోరారు.

దిగుమతి లైసెన్సుల వ్యవహారంపై సి. బి. ఐ. దర్యాప్తు ప్రారంభమైనందున ప్రస్తుత దశలో పార్లమెంటరీ సంఘాన్ని నియమించనవసరంలేదని శ్రీ యాదవ్ పేర్కొన్నారు.

సి. బి. ఐ. ప్రాథమిక దర్యాప్తు గురించి శ్రీ యాదవ్ ప్రస్తావించగానే శ్రీ వాజపాయ్, శ్రీ మధులిమాయే, శ్రీ ఎస్. ఎన్. మిశ్రాలు లేచి శ్రీ యాదవ్ ఇప్పుడు వెల్లడించినవిషయాన్ని న్యాయశాఖామంత్రి మరుగు పరచారని అందుచేత సి. బి. ఐ. ప్రాథమిక నివేదిక ప్రతిని సభముందు వుంచాలని గట్టిగా కోరారు.

న్యాయశాఖామంత్రి శ్రీ హెచ్.ఆర్. గోఖలే వెంటనే లేచి కేసు రిజిస్టరు చేయబడిన విషయాన్ని తాను ఇదివరకే సభలో చెప్పానని, అయితే ప్రాథమిక దర్యాప్తు నివేదిక విషయాన్ని వెల్లడించి వుండకపోవచ్చునని అన్నారు.

ప్రాథమిక దర్యాప్తు నివేదికను సభముందు వుంచడానికి వీలువడదని సభాపతి శ్రీ ఢిల్లాన్ రూలింగ్ ఇచ్చారు.

తాను నిజానికి ప్రాథమిక దర్యాప్తు నివేదికను చూడలేదని కాని ఈ కేసులో దొంగ సంతకాలు, మోసం, కుట్ర, పట్ట విరుద్ధమైన ఇతర వర్గాలు ఇమిడి వున్నట్లు తనకు సమాచారం చేరిందని శ్రీ చంద్రజిత్ యాదవ్ చెప్పారు.

ఈ కేసుపై సి. బి. ఐ. దర్యాప్తు సమీక్షిస్తే, పార్లమెంటరీ సంఘాన్ని నియమిస్తే కేసు తేలేసరికి ఒకటి రెండేళ్లు పట్టవచ్చునని ఆయన అన్నారు.

దినఫలం

11-9-1974 బుధవారం
శక సం. 1896 భాద్రపద మాసం 20

★ మేషం. : మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి.

★ వృషభం : వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

★ మిధునం : వృత్తి, వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. విరోధ కాంక్షే పోల్గొ పోర్గొంటారు.

★ కర్కాటకం : కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది.

★ సింహం : సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి.

★ కన్య : అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

★ తుల : వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

★ వృశ్చికం : మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు.

★ ధనుస్సు : వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

★ మకరం : అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది.

★ కుంభం: సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

★ మీనం : సామాన్యమైన పనులకు కూడా యెంతో శ్రమచేయవలసివస్తుంది. బంధువులకు సహాయం చేస్తారు.

—మహేష్

నేపాల్‌కు భారత్ నిరసన లేఖ

భాట్మాండూ, సెప్టెంబరు 14 : సిక్కిం వ్యవహారం విషయంలో గత వారం ఇక్కడ జరిగిన భారత వ్యతిరేక ప్రదర్శనల పట్ల భారతీయ ఆస్తికి జరిగిన నష్టం పట్ల భారతప్రభుత్వము నేపాల్ ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా నిరసన తెలియజేసినట్లు చెప్పబడుతోంది.

భారతప్రభుత్వం పంపిన నిరసన లేఖను భారత రాయబారి శ్రీ రాస్‌గోత్రా మొన్న నేపాల్ ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిసింది.

చిత్ర విచిత్రం

నెంబర్ వన్ హీరోయిన్!

ఈ పోటోలో వున్న నటికి ప్రజలలో నంబర్ వన్ స్థానమున్నదనే విజాన్ని చెపు లాలా విన్నాను. ఈమె నటించిన 'ప్రేమ నగర్', 'జీవనతరంగాలు', 'విచిత్రబంధం', 'కృష్ణవేణి' చిత్రాలు యీ పట్టాన్ని తెచ్చి పెట్టాయి.

మొన్న సురేష్ మూవీస్ వారి "చక్రవాకం" చిత్రం చూశాను. ఇందులో దేవరాణిగా వాణిశ్రీ నటించింది. నవలానాయిక పేరును మరొకసారి తనకే దక్కించుకొనింది. ఈ చిత్రంలో వాణిశ్రీ గొప్పగా నటించింది. మరొకరయితే దేవరాణికి సరిపోరు అనిపించింది. తేట తెలుగులోని కమ్మదనాన్ని వాణిశ్రీ నోటంట విన్నప్పుడు తేనె ఆరగించిన అనుభూతి ఏర్పడింది.

నిర్మాత రామానాయుడు మళ్లీ జాక్‌పాట్ కొట్టడం తథ్యము అనిపించిన చక్రవాకం, చిత్రానికి విక్టరీ మధుసూదనరావు ఎంతేని కారకుడు అని చెప్పడం న్యాయం.

చిత్రసమీక్షలు

ఆడపిల్లల తండ్రి

మధ్యతరగతి కుటుంబం—చేసేది గుమస్తా ఉద్యోగం. నలుగురు ఆడపిల్లలు—భార్య లేదు. అప్పులతో—చేబదుళ్లతో సతమతమవుతున్నాడు కుటుంబరావు. ఎవ్వరిని నొప్పించే స్వభావంకాదు. ఏడుపొచ్చినా నవ్వేస్తాడు—నవ్విస్తాడు. ఆడపిల్లలే తన ఆస్తి అనుకున్నాడు. పెద్దకూతురు ఉద్యోగంచేస్తు తండ్రికి చేదోడు వాదోడుగా ఉంది.

తానుగా ప్రయత్నించి వివాహాలు చేయలేనని గుర్తించినా వాటంతట అవి మంచి సంబంధాలు ముందుకు తోసుకువస్తుంటే మంచిరోజులు వచ్చాయని ఆశపడ్డాడు కుటుంబరావు. కాని కథ అడ్డంతిరిగింది—విధివక్రించింది. ఇబ్బందులు ఎదురయాయి. జీవితాంతంవరకు యిలా ఇబ్బందులతోనే కృశించిపోవలసిందేనా ? మంచిరోజులు రావా ? ఆడపిల్లల పెళ్లిళ్లు అవుతాయా అన్నది పతాక సన్నివేశం.

దర్శకుడు కె. వాసు దర్శకత్వంలో తయారయిన సత్యాఎంటర్ ప్రైజెస్ వారి ఆడపిల్లతండ్రి చిత్రానికి కె. ప్రత్యగాత్మ స్క్రీన్‌ప్లే వ్రాశారు. సంగీతం టి. చలపతిరావు.

ఆడపిల్లల తండ్రిగా నాగభూషణం ఆ పాత్రలో జీవించారు. కృష్ణంరాజు, చంద్రమోహన్, రాజబాబు, అల్లురామలింగయ్య, గిరిబాబు, భారతి, జయసుధ, పద్మప్రియ, రత్న మొదలగువారు నటించారు. అనిల్ ప్రభన్ ఎంటర్ ప్రైజెస్‌వారు యీ చిత్రాన్ని ఆంధ్ర ప్రాంతంలో విడుదల చేశారు.

— ఎల్. ఎస్. రావ్

మాంగల్యభాగ్యం

తన మధురగానంతో మైమరపిస్తూ, అసామాన్య నటనతో ప్రేక్షకుల ప్రశంసలు పొందగానే భానుమతి ప్రజ్ఞాపాటవాలను పూర్తిగా వినియోగించుకొని చక్కని చిత్రాన్ని అందించాడు పద్మనాభం. మాంగల్యభాగ్యం కన్నా స్త్రీకి కావలసింది మరేది లేక పోయినా, ఆ తాళిగట్టిన భర్త తన వ్యక్తిత్వాన్ని, అభిరుచులను ఎంతమాత్రం గౌరవించక, అను నిత్యం హింసలకు గురిచేస్తూ, చివరకు విడాకులు కూడా ఇస్తే, సంగీతాన్ని ఆలంబనంగా చేసుకొని జీవనాన్ని సాగిస్తున్న కళ్యాణి, పరిస్థితుల ప్రభావంవల్ల తాను ప్రేమించిన వ్యక్తికి దూరమై, తనయింట చేరిన చెల్లెలు వాసంతికి కూడా ఆశ్రయం ఇస్తుంది. పెళ్లికాకుండానే తన ప్రేమఫలం కడుపులో పెరుగుతున్నందుకు దుఃఖనివారుపున్న వాసంతికి ధైర్యం చెప్పి, ఆమె కన్నబిడ్డను తన బిడ్డగా పాకి విద్యాబుద్ధులు గరిపిస్తుంది. చివరకు ఆ పిల్లయుక్త వయస్కురాలై తాను ప్రేమించిన యువకుని పెళ్లి చేసుకొనగోయే తరుణంలో, అసలు తండ్రి ఎవరన్న ప్రశ్న ఆ వివాహానికి అవరోధమై, ఆ యువతి హృదయం తల్లడిల్లే తరుణంలో, ఆమె తలిదండ్రులెవరో తెలియనంతో, వారి కలయికతో కథ సుఖాంతమవుతుంది.

కళ్యాణి పాత్రలో భానుమతి నటన ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆమె మధురంగా పాడిన ఇతర పాటలతోపాటు, ఈ చిత్రంలోని 'పాప్‌సాంగ్' ఒక ప్రత్యేకాకర్షణ. "రావేచెలీ నాకీ" అన్న పాటను బాలసుబ్రహ్మణ్యం మధురంగా పాడారు. పద్మనాభం, రమాప్రభ చక్కటి హాస్యం అందించారు. జగ్గయ్య, చంద్రమోహన్, శ్రీధర్, ప్రభాకరరెడ్డి, జయంతి, శుభ, నెగ్గెరాడై నిర్మల ప్రభృతులు ఇతర పాత్రలలో కనిపిస్తారు. నిర్మాత బి. మురళి, దర్శకుడు పద్మనాభం. లక్ష్మీ ఫిలిమ్స్ వారు విడుదల చేశారు.

— గాంధి

—:o:—

మాడూరిసమస్య

బడి భవనం సమస్య

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

20 మంది ఉపాధ్యాయులు, 150 మంది పిల్లలు కల మా పూరి జి. పి. పె. స్కూలుకి భవనం లేదు. వాన కురిస్తే ఇబ్బంది.

మూరావెమ్మం అనంతశుమార్, అసిస్టెంట్ జి. పి. పె. స్కూలు, సిద్ధినేనిగూడెం పోస్టు, పరయా చినగంధ్రసాదు, ఖమ్మం జిల్లా.

వాజ్‌పేయి ప్రసంగం

అర్యా, ది. 29.8.74 "ఆంధ్రపత్రిక"లో లోక్‌సభలో జననంఘ నాయకులు శ్రీ అటల్‌బిహారీ వాజపేయీగారు ప్రసంగించుమా సందర్భవశాత్తు ఇది ప్రభుత్వమా? కోమటి దుకాణమా? అని ప్రశ్నించినట్లు తమ పత్రికలో మాత్రమే ప్రకటించి ఉన్నారు. శ్రీ అటల్‌బిహారీ వాజపేయీగారు ఎటువంటి పరిస్థితులలోనూ, ఒక వర్గమును కించపరచే విధమునా మాట్లాడి ఉండరు. వారిలో గల 10 సంవత్సరము

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం

ఎడ్మిన్ స్టేటివ్ ఆఫీస్, వ్యవసాయ పరిశోధనా సంస్థ
రాజేంద్రనగర్, హైదరాబాద్-500030.

ప్రకటన నెం. 8 తేది 3-9-74

1974—75 విద్యాసంవత్సరములో ఈ క్రింది కోర్సులలో విద్యాభ్యాసానికి ప్రవేశము నకై నిర్ణీత ఫారములలో దరకాస్తులు కోరడమైనది. మొత్తం సీట్ల సంఖ్య, ఏఏ కాలేజీలలో ఏ కోర్సులు లభించునది వివరములు ఈ క్రింద తెలియపర్చబడినవి.

కోర్సు	మొత్తం సీట్ల సంఖ్య	కోర్సులు బోధించు కళాశాలలు
బి. ఎస్సి (వ్యవసాయము)	400	వ్యవసాయ కళాశాల, బాపట్ల. ఎస్. వి. వ్యవసాయ కళాశాల, తిరుపతి. వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాద్.
బి. వి. ఎస్సి.	60	పశువైద్య కళాశాల, తిరుపతి. పశువైద్య కళాశాల, రాజేంద్రనగర్.
బి. ఎస్సి. (హోమ్‌సైన్స్)	80	హోమ్‌సైన్స్ కళాశాల, హైదరాబాద్
ఎం. ఎస్సి. (వ్యవసాయము)	100	వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ హైదరాబాద్ నందు లభించు ముఖ్య అంశములు (ఏ) అగ్రోనమి (బి) అగ్రికల్చరల్ బాటనీ (సి) సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ (డి) ఎంటామాలజీ (ఇ) అగ్రికల్చరల్ ఎకనమిక్స్ (ఎఫ్) ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ (జి) హార్టికల్చర్ (హెచ్) ప్లాంట్‌పాథాలజీ, వ్యవసాయకళాశాల, బాపట్లనందు లభించు ముఖ్య అంశములు (ఎ) అగ్రికల్చరల్ బాటనీ (బి) సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ (సి) ఎంటామాలజీ. ఎస్. వి. వ్యవసాయ కళాశాల, తిరుపతి నందు లభించు ముఖ్యఅంశములు (ఎ) అగ్రోనమి (బి) ప్లాంట్ పాథాలజీ (సి) హార్టికల్చర్.
ఎం. ఎస్సి. (హోమ్‌సైన్స్)	10	హోమ్‌సైన్స్ కళాశాల, హైదరాబాద్ నందు ఫుడ్స్ అండ్ న్యూట్రిషన్ ప్రత్యేకాంశముగా.

1973—74 విద్యా సంవత్సరంలో ఎం.ఎస్.సి (పశువైద్యం) కోర్సులో భర్తీ కానటువంటి కొంత సీట్లు కూడ ప్రస్తుతం భర్తీ చేయుటకు ఉద్దేశించబడినది. వివరములు ఈ క్రింద ఇవ్వడమైనది.

మేజర్ ఫీల్డ్	సీట్ల సంఖ్య	కళాశాల.
అనిమల్ సైన్స్	4	పశువైద్య కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాద్
అనాటమి	2	—డిటో—
ఫిజియాలజి & ఫార్మకాలజి	2	—డిటో—
పాథాలజి	3	పశువైద్య కళాశాల, తిరుపతి
పారాసైటాలజి	3	—డిటో—
వెటరినరి మెడిసన్	3	—డిటో—
సర్జరీ	2	—డిటో—
మైక్రోబయాలజి	2	—డిటో—

ప్రవేశమునకు అర్హతలు

బి. యు. సి. లేక హెచ్. ఎస్ (ఎం. పి) ఎస్. పి. లేక హెచ్. ఎస్. ఎం. పి. ఎస్.ఎస్.సి. లేక ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియెట్‌బోర్డు నిర్వహించిన రెండుమేండ్ల ఇంటర్మీడియెట్ పరీక్ష లేదా వీరికి సమానముగా గుర్తింపబడిన మరియొక పరీక్షను ఈక్రింది ఏవేనిరెండు సబ్జక్టులతో ఉత్తీర్ణులై వుండవలెను.

బి. ఎస్సి. (వ్యవసాయము)నకు :
1. ఫిజికల్ సైన్సస్.
2. బయలాజికల్ సైన్సస్ లేక నాచురల్ సైన్సస్
3. అగ్రికల్చరల్ సైన్సస్
1. ఫిజికల్ సైన్సస్
2. బయలాజికల్ సైన్సస్ లేక నాచురల్ సైన్సస్.

గమనిక:— అర్హతనిచ్చే పరీక్షను ఒకేదఫాలో ఉత్తీర్ణులై యుండి అప్లనల్ సబ్జక్టులలో 50శాతంకంటే తక్కువ కాకుండా మార్కులు పొందినవారు దరకాస్తు చేయుట కర్హులు (సెడ్యూలు కులములు/సెడ్యూలు తెగల విషయంలో 40%)

బి. ఎస్సి. (హోమ్‌సైన్స్)కు :
1. ఫిజికల్ సైన్సస్.
2. బయలాజికల్ సైన్సస్ లేక నాచురల్ సైన్సస్
3. హవుస్‌హోల్డ్ ఆర్ట్స్ లేక డొమెస్టిక్ సైన్స్
4. మాథెమాటిక్స్
5. హోమ్ సైన్స్

గమనిక:— అర్హతనిచ్చు పరీక్షను ఒకేదఫాలో ఉత్తీర్ణులై యుండి, అప్లనల్ సబ్జక్టులలో కనీసం 40% కు తక్కువ కాకుండా మార్కులు పొందినవారు దరకాస్తు చేయుట కర్హులు. 40% అంతకు మించిన మార్కులు పొందియుండి, అర్హతనిచ్చు పరీక్షను ఒకటికంటే హెచ్చుదఫాలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను కూడా, ఒక దఫాలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను చేర్చుకొన్న మీదట యింకనూ సీట్లు ఖాళీలు ఉన్నప్పుడు పరిశీలించబడుదురు.

ఎం. ఎస్సి. (వ్యవసాయం)
ఎం. ఎస్సి. (పశువైద్యం)
ఎం. ఎస్సి. (హోమ్‌సైన్స్)

బి. ఎస్సి. (వ్యవసాయము)/బి వి.ఎస్సి./బి.ఎస్సి. (హోమ్‌సైన్స్) డిగ్రీ కోర్సులను ఈ యూనివర్సిటీ నుండి లేదా మరియొక గుర్తించబడిన యూనివర్సిటీ నుండి కనీసం రెండవ డివిజనులో ఉత్తీర్ణులై యుండవలెను. లేదా ఇంటర్నల్ అసెస్‌మెంటు పద్ధతిలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు 2.50 ఒ. జి. పి. ఏ. పొందియుండవలెను.

అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో సెడ్యూలు కులములు/సెడ్యూలు తెగలు, వెనుకబడిన వర్గములు మరియు పర్సీయులో ఉంటున్న గ్రామవిస్తరణాధికారులు, అర్హతలుగల సబ్—అసిస్టెంట్లకు సీట్ల రిజర్వేషను గలదు. పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులలో పర్సీయులో ఉంటున్న వ్యక్తులకు, సెడ్యూలు కులములు, సెడ్యూలు తెగల అభ్యర్థులకు రిజర్వేషనులు ఉండగలవు. మరియు 1974 ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల (ప్రవేశముల క్రమబద్ధము) ఉత్తర్వుల మేరకు స్థానిక అభ్యర్థులకు కూడ అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో రిజర్వేషనులు ఉండును.

పూర్తి వివరములు గల దరకాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులను రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్ బిల్డింగ్స్, రాజేంద్రనగర్, హైదరాబాద్—500030 వారినుండి మరియు ప్రిన్సిపాల్, కాలేజి ఆఫ్ హోమ్‌సైన్స్, పెద్దకూరియుట్ రోడ్, హైదరాబాద్—500004 వారినుండి ఒక్కొక్క కోర్సుకు రు. 3—00 (మూడు రూపాయలు వంతున) స్వయంగా చెల్లించి పొందవచ్చును.

దరకాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులు పోస్టులో తెప్పించుకోదలచినవారు రు. 3—50 (మూడురూపాయిలు యాభై పైసలుమాత్రం) మనిఆర్డరు ద్వారా చెల్లించి రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్, రాజేంద్రనగర్, హైదరాబాద్—500030 వారినుండి పొందవచ్చును. ఏ కోర్సుకు దరకాస్తు కావలసినది వివరములు, కావలసిన ఫారముల సంఖ్య మరియు తమ చిరునామాను మనిఆర్డరు కూపన్‌మీద స్పష్టంగా వ్రాయవలెను. పోస్టల్ ఆర్డర్లు అంగీకరించబడవు.

దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్‌లు 12 సెప్టెంబరు 1974 నుండి విక్రయించెదరు.

అన్ని విధములా సక్రమముగా పూర్తిచేసిన దరకాస్తులు రిజిస్ట్రార్‌వారికి 30 సెప్టెంబరు 1974 తేదీన ఆలోగా అందునట్లు పంపవలెను. గడువుతేదీకి తర్వాతవచ్చే దరకాస్తులు పరిశీలించబడవు. దరకాస్తులకు జతపర్చవలసిన సర్టిఫికేట్ నకలు గడువుతేదీకి తర్వాత దాఖలుచేయగలమనే అభ్యర్థనను పరిశీలించరు.

జి. ప్రభాకరరెడ్డి,
రిజిస్ట్రార్.

కాంగ్రెస్ వాదులు సహా ఎవరు అవినీతికి పాల్పడినా శిక్ష ఖాయం: ప్రధాని హెచ్చరిక

మద్రాసు, సెప్టెంబరు 10: అవినీతి నిర్మూలనకు ఎవరు పాల్పడినా, వారు కాంగ్రెసుకు చెందినవారయినానరే, వారిని శిక్షించడం జరుగుతుందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్నటికన్నా హెచ్చరించారు. చట్ట ప్రకారమే అంతా జరిగి తీరాలని ఆమె స్పష్టం చేశారు.

కాంగ్రెసుపార్టీలోని వారి అక్రమ చర్యలను, అవినీతిని పార్టీ నిరోధించలేక పోయినట్లయితే కాంగ్రెసు, కాంగ్రెస్‌గా ఉండబోదని ఆమె చెప్పారు.

కాంగ్రెసు కార్యకర్తల సభలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ ఇదే సమయములో అనుసరిస్తూ చేయబడుతున్న నిరాధారమయిన ఆరోపణలను పార్టీ సహించబోదని కూడా స్పష్టం చేశారు.

"రాష్ట్రాలలో ఏదో ఒక సమయంలో వివిధ పార్టీలు అధికారంలో ఉన్నాయి. వాటి పాలన ఏమాత్రం "పవిత్రంగా" ఉన్నట్లు కనిపించలేదు. ఇతర పార్టీలలో కూడా చెడు ఉన్న దృష్ట్యా కాంగ్రెసుపై వస్తున్న అవినీతి ఆరోపణలు రాజకీయ దురుద్దేశ్యంతో కూడినవని భావించవలసి ఉంటుంది.

అవినీతిని, దొంగ రవాణాను, బ్లాక్‌మార్కెటింగ్‌ను, తదితర అక్రమ పద్ధతులను నిరోధించడానికి ప్రభుత్వం గట్టిగా పనిచేస్తోంది. అన్ని వర్గాల ప్రజలు ఈ కృషికి సహకరించవలసి యివ్వాలి" అని ప్రధాని చెప్పారు.

ఇతర పార్టీలతో అవగాహన సమస్య

మరో ఇతర పార్టీతో విలీనం లేదా అవగాహనకు సంబంధించిన విషయంలో తమిళనాడులోని కాంగ్రెసు కార్యకర్తలు ఎందుకు గందరగోళపడిపోతున్నారో తనకు అర్థం కావడం లేదని ప్రధాని అన్నారు.

బీదరికాన్ని నిర్మూలించి సమసమాజ నిర్మాణం లక్ష్యం వేపు కాంగ్రెసుపార్టీ పురోగమిస్తోందని, ఇతరులు వచ్చినా రాకపోయినా కాంగ్రెస్ కృషి దెబ్బతినబోదని, కాంగ్రెసు ముందుకు పోతున్నదా లేదా చూడడానికి ఇతరులు నిరీక్షిస్తున్నారని ఆమె తెలిపారు. విలీనం, లేదా అవగాహన కోసం ఎదురు చూడకుండా పార్టీ లక్ష్యసాధనకు జరమన్యములో, కృతనిశ్చయంతో కృషి చేయవలసిందిగా కార్యకర్తలకు ఆమె ఉద్బోధించారు.

తమిళనాడు కాంగ్రెసు పార్టీలోని "ముఠాలు, విభేదాలు" గురించి కూడా ఆమె ప్రస్తావించారు.

భారతదేశం బలంగా ఉండడం కొన్ని దేశాలకు ఎలా యిష్టం లేదో, దేశంలో కూడా కొన్ని శక్తులకు మార్పులు అంటే యిష్టం లేని ఈ శక్తులు ఒకటిగా చేరి కాంగ్రెసును దుర్బలపరచడానికి, దాని కార్యక్రమాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆమె హెచ్చరించారు.

సమ్మెలకు దిగవద్దని కార్మికులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం యిటీవల తీసుకున్న ద్రవ్యోల్బణ నిరోధం చర్యల వల్ల ప్రజలకు కొంత ఇబ్బంది కలిగినమాట వాస్తవమేనని ఆమె అంగీకరించారు. ప్రస్తుతానికి అదనపు ఆదాయాన్ని సాధించు చేయవలసినదిగా మాత్రమే ప్రజలను కోరుతున్నామని ఆమె చెప్పారు.

సాంకేతిక సహకారానికి ప్రాధాన్యం: చవాన్ ప్రకటన

మద్రాసు, సెప్టెంబరు 10 : ఆర్థికరంగములో ఇతర దేశాల సహకారాన్ని భారత్ కోరుతున్నదని ఆర్థిక మంత్రి శ్రీ వై.బి. చవాన్ నిన్నయిక్కడ పునరుద్ఘాటించారు. అయితే ఇప్పుడు విదేశాలనుంచి సెట్టుబడుల సంగతే, సాంకేతిక సహకారానికే భారతదేశం ఎక్కువ ప్రాముఖ్యాన్ని యిస్తోందని ఆయన తెలిపారు.

ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ సంస్థ రజతోత్సవాల సభలో శ్రీ చవాన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, సాంకేతిక సహకారం ఉన్నంత మాత్రాన చాలదని, సాంకేతిక పరిజ్ఞానం బదలాయింపు జరగాలని అన్నారు. దీనివల్ల భారతదేశం తన సొంత సాంకేతిక శక్తియుక్తులను అభివృద్ధి చేసుకొనడానికి వీలవుతుందని, ఇలాంటి సహకారం ద్వారా ప్రపంచ వాణిజ్యంలో కూడా భారత్‌కు ఎక్కువ వాటా లభించవలసి ఉన్నదని ఆయన వివరించారు.

ద్రవ్యోల్బణ సమస్య స్వభావము సంపన్న దేశాలలో ఒక విధంగాను, సర్వమాన దేశాలలో ఒక విధంగాను ఉన్నదని లార్డ్ పిడెన్ (బ్రిటిష్ ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ సంస్థ అధ్యక్షుడు) వెలిబుచ్చిన అభిప్రాయముతో శ్రీ చవాన్ ఏకీభవించారు. అయితే ఎక్కువ ఉపాధి అవకాశాలను అన్వేషించడం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం భారతలో ఉన్న మౌలిక సమస్య అని ఆయన తెలిపారు. ఈ సమస్యలు చాలాకాలం పాటు ఉండవచ్చు. అయితే వీటిని మా పద్ధతుల ప్రకారం పరిష్కరించడానికి మేము ప్రయత్నిస్తున్నాము" అని ఆయన తెలిపారు.

—:o:—

జపాన్‌లో పెను తుఫాను: 13 మంది మృతి

టోక్యో, సెప్టెంబరు 10 : జపాన్‌లో సంభవించిన తుఫాను కారణంగా వచ్చిన వరదలలోను, మట్టిపెళ్లలు విరిగిపడిన సంఘటనలలోను 13 మంది మరణించారని, మరి 24 మంది గాయపడ్డారని నిన్న పోలీసులు తెలిపారు.

క్యుషు, షికోకు ప్రాంతాలు ఈ తుఫాను దెబ్బకు తీవ్రంగా గురిఅయ్యాయి. క్యుషులో 7 గురు మరణించారు.

క్యుషు, షికోకు, హోన్షు ప్రాంతాలలో వరదలవల్ల 25300 ఇళ్లు ముంపుకు గురి అయ్యాయని, 73 ఇళ్లు ధ్వంసమయ్యాయని పోలీసులు చెప్పారు.

విదేశీ ద్రవ్యం దొంగతనంగా రవాణా: బొంబాయిలో 10 మంది అరెస్టు

బొంబాయి, సెప్టెంబరు 10: రు.2.34 కోట్ల విదేశీమారక ద్రవ్యానికి సంబంధించిన మోసపు "రెమిటెన్సుల" కేసు ఒకటి పురస్కరించుకుని, కేంద్ర నేర దర్యాప్తు సంస్థ—సి. బి. ఐ— అధికార్లు, మొన్న బొంబాయిలోని ఒక నగల వ్యాపారస్థుడైన శాంతి చంద్ రవిచంద్ జవేరి అనే వ్యక్తిని, నిన్న ఉదయం, బాబూభాయ్‌మన్‌రూపచంద్ షా అనే వ్యక్తినీ అరెస్టు చేశారు. వారిని, నిన్న ఇక్కడ మేజిస్ట్రేట్ శ్రీ జాల్ హెచ్. ఎ. పటేల్, సెప్టెంబరు 12 వ తేదీదాకా, పోలీస్ కస్టడీకి రిమాండు చేశారు.

వీరిద్దరి అరెస్టులతోను, ఈ కేసుకు సంబంధంగా అరెస్ట్ అయిన వారి సంఖ్య 10 అయింది. వారిలో రిజర్వు బ్యాంకు ఆఫీసర్లు ఇద్దరు, గుమాస్తా ఒకరు బొంబాయిలోని బ్యాంక్ ఆఫ్ అమెరికా ఆఫీసరు ఒకరూ వున్నారు. ఈ 10 మందిలో 8 మంది పురుషులు. వీరందరినీ కూడా సెప్టెంబరు 12 వరకు పోలీస్ కస్టడీకి రిమాండు చేయటం జరిగింది.

శ్రీ జవేరీ ఆఫీసు శనివారం రాత్రి సోదా చేస్తే రు. 30 లక్షల ఖరీదు చేసే వజ్రాలు రు. 74 వేల నగదు కనుగొనబడినట్లు మేజిస్ట్రేటుకు సి. బి. ఐ. అధికార్లు తెలిపారు. శ్రీ జవేరీ, తన ఆఫీసులో వున్న అకవుంటు పుస్తకాలు, స్టాక్ బుక్కుకు సంబంధించి, యీ వజ్రాలుఎట్లా తమవద్దవున్నదీ చెప్పలేక పోయారని తెలియచేయబడింది.

నిన్న ఉదయాన అరెస్టు చేయబడిన బాబూభాయ్ ఎం. షా విషయమై దర్యాప్తులు కొనసాగుతున్నవనీ మోసంగా విదేశీమారక ద్రవ్యం రెమిటెన్సుల నిధులకు అర్హతకంగా ఆసరాగా వుంటున్నది. యీ వ్యక్తియే అని అనుమానించబడుతున్నదనీ, కూడా మేజిస్ట్రేటుకి సి. బి. ఐ. వారు తెలియజేశారు. కోయని వజ్రాలను దిగుమతి చేసుకొని, కోసిన వజ్రాలను, ఇంకా నగలను, ఎగుమతి చేస్తూ వున్న ఒక ఎగుమతి— దిగుమతి ఫిరములో, నిందితుడు జవేరీ భాగస్వామి అని కూడా మేజిస్ట్రేటుకి సి. బి. ఐ. తెలియచేసింది.

—:o:—

కలకత్తా, సెప్టెంబరు 10 : అజ్ఞాత నాగాల మీద దమన నీతిని ప్రయోగిస్తే వారిలో నిస్సహాయులైన కొందరు పొరుగు దేశాలకు పారిపోవచ్చునని నాగాలాండ్ ఆర్థిక మంత్రి ప్రకటించారు.

సిక్కిం సమస్యపై కొన్ని పత్రికల 'గగ్గోలు': ప్రధాని విమర్శ

మద్రాసు, సెప్టెంబరు 10: సిక్కింలో జరుగుతున్న పరిణామాల గురించి కొన్ని వార్తాపత్రికలు గగ్గోలు పెట్టడం శోచనీయమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న యిక్కడ అన్నారు.

సిక్కిం వ్యవహారం గురించి విదేశాంగ మంత్రి పార్లమెంటులోను, బయటా కూడా విపులంగా చెప్పి ఉన్నందువల్ల తాను దానిని గురించి లోతుగా పోవలసిరాలేదని అయితే 1947 నుంచి పరిస్థితి గురించి తెలిసి ఉన్నవారికి, ఈ చర్య (సిక్కింకు ఆనుబంధ ప్రతిపత్తి), ప్రస్తుత మైత్రికి రాజ్యాంగ బద్ధమైన, సరి అయిన స్వరూపాన్ని ఇవ్వడానికి ఉద్దేశించినదేనని బోధపడగలదని ఆమె అన్నారు.

కైకలూరు సమితి అధ్యక్షుని అరెస్టు: కలెక్టర్ ఉత్తర్వు చెల్లుతుందని హైకోర్టుతీర్పు

హైదరాబాద్, సెప్టెంబరు 10 : కైకలూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ నంబూరి వెంకట నరసింహారాజును అంతరంగిక భద్రతా చట్టం క్రింద నిర్బంధించడానికి కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ చేసిన ఉత్తర్వు చెల్లుతుందని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి ఒ. చిన్నపరెడ్డి, న్యాయమూర్తి టి.లక్ష్మయ్య నిన్నతీర్పునిచ్చారు.

మోపబడ్డ పద్ధతులలో పెద్ద మొత్తంగా ఎరువులను సంపాదించిన నేరంపై శ్రీ రాజును ఆగస్టు 1న అరెస్టు చేశారు. ఈ అరెస్టు ఉత్తర్వు చెల్లదేరదని శ్రీ రాజు హైకోర్టులో దరఖాస్తు పెట్టుకొన్నారు. కలెక్టర్ దురుద్దేశంతోవ్యవహరించారని కూడా ఆయన ఆరోపించారు.

దీనిపై కలెక్టర్ చేసిన వాదాన్ని న్యాయమూర్తులు అంగీకరించారు. కలెక్టర్‌పై జరిగిన ఆరోపణలు రుజువు కాలేదని వారు పేర్కొన్నారు.

మెదడుకు శస్త్రచికిత్తద్వారా వ్యసనాల నిర్మూలనకు వీలు

మద్రాసు, సెప్టెంబర్ 10: నిరంతరం మద్యపానం చేసేవారు, మత్తు మందులకు అలవాటు పడి పోయినవారికి మెదడులో శస్త్రచికిత్స ద్వారా చికిత్స చేయవచ్చునని మద్రాసు ప్రభుత్వ ఆసుపత్రిలోని న్యూరో సర్జన్లు (వాడి మండల సంబంధమైన శస్త్ర చికిత్సా నిపుణులు) చెబుతున్నారు.

స్టీరియోటాక్సిస్ సర్జన్ అనే పద్ధతిని యిలాంటి చికిత్స అవసరమయిన వారికి మామూలుగా ఉయోగించటం జరుగుతున్నదని వారు అన్నారు.

గడచిన రెండు సంవత్సరాలలో సుమారు 40 మంది తాగుబోతులకు ఈ చికిత్స జరిగిందని ప్రముఖ మెదడు శస్త్రచికిత్సా నిపుణుడు, మద్రాసు ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన న్యూరాలజీ ఇన్‌స్టిట్యూట్ ప్రధానాధికారి అయిన ప్రొఫెసర్ బి. రామమూర్తి తెలిపారు.

రోగి తాగుడుకు, లేదా మత్తు మందులకు అలవాటు పడి పోవడానికి కారకమయిన మెదడులోని భాగాన్ని విద్యుచ్ఛక్తితో గాని యితర పద్ధతి ద్వారాగాని నాశనం చేయడం ఈ పద్ధతి.

శస్త్ర చికిత్స జరిగిన తర్వాత పుర్రెలో చిన్న రంధ్రం మిగిలి వుంటుంది. కొద్ది వారాల్లో అది గట్టి 'టిస్యూ'తో కప్పబడి పోతుంది. కనక మచ్చ ఏదీ కనిపించదు.

మెదడులోని ఏ భాగాన్నయినా శస్త్ర చికిత్స ద్వారా తొలగించడానికి స్టీరియోటాక్సిస్ పద్ధతిని ఉపయోగించవచ్చునని, భిన్న కోణాలనుంచి ఎక్స్—రే చిత్రాలు తీసి తొలగించవలసిన భాగాన్ని గుర్తించడం జరుగుతుందని సర్జన్లు చెప్పారు.

తత్ఫలితంగా మూర్ఛ రోగం, తదితర నాడీ సంబంధమయిన రుగ్మతలకు కారణమయిన భాగాలను కనుగొని నాశనం చేయడం వీలవుతుంది.

మూర్ఛ రోగం విషయంలో శస్త్రచికిత్స అత్యంత విజయవంతమయిందని ప్రొఫెసర్ రామమూర్తి తెలిపారు. వణుకుతున్న లేదా కొయ్యబారిన చేతులు గల రోగులు లేక కాళ్లు చేతులు కదలిక విషయంలో అదుపు కోల్పోయిన రోగుల విషయంలో కూడా ఈ శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగిందని ఆయన అన్నారు.

మద్రాసు బ్రెయిన్ ఇన్‌స్టిట్యూట్ భారత్‌లో అన్నింటికన్నా పెద్దదని పేర్కొనబడింది. మెదడు తరంగాలు, మెదడు కార్యకలాపాల పై యోగాభ్యాస ప్రభావం గురించి ఈ సంస్థ పరిశీలన ప్రారంభించింది.

ఈ పరిశీలన ఫలితాలు పెక్కు రుగ్మతల చికిత్సకు ఉపయుక్తం కావచ్చునని ప్రొఫెసర్ రామమూర్తి తెలిపారు.

మెదడు నుంచి వచ్చే తరంగాలను ఆల్ఫా, బీటా, గామా, తటా తరంగాలుగా వర్గీకరించటం జరిగింది. యోగుల మెదడు ప్రత్యేకమయిన తరంగాలను ఉత్పత్తి చేస్తుందని వారికున్న అదనపు పరిశీలనా శక్తికి బహుశా అదే కారణమని ఈ ఇన్‌స్టిట్యూట్‌లోని న్యూరాలజిస్టులు విశ్వసిస్తున్నారు. ధ్యానం, యోగం, మెదడు తరంగాలను ఎలా ప్రభావితం చేస్తాయన్న అంశంపై పరిశీలన ప్రారంభమయిందని ప్రొఫెసర్ రామమూర్తి తెలిపారు. ఇటీవలి కాలంవరకు భారత్‌లోను, యోరోపులోను శాస్త్రవేత్తలు యోగానికి, శరీరంలో మార్పులకు సంబంధాన్ని పరిశోధించారే గాని, మెదడులో వచ్చే మార్పులను పరిశోధించలేదు.

మెదడు తరంగాలపై తొలి పరిశీలనలు తీవ్రమయిన తలనొప్పులను, నిద్రపట్టక పోవడాన్ని కుదర్చడానికి అవకాశాన్ని ప్రస్తుటం చేశాయి. ఉదాహరణకు ఒక రోగి మెదడు ఉత్పత్తి చేసిన బీటా తరంగాలను తిరిగి అదే వ్యక్తి మెదడు లోకి సంపి తల నొప్పిని తొలగించటం జరిగింది. అలాగే మరొక రోగి మెదడు ఉత్పత్తి చేసిన తీటా తరంగాలను తిరిగి అదే వ్యక్తి మెదడులోకి పంపేసరికి పెక్కు రోజులుగా నిద్ర పరగని ఆ వ్యక్తి ఇన్‌స్టిట్యూట్‌లోనే నిద్ర పోయాడు. ఈ పద్ధతిని "బయో—ఫీడ్‌బాక్" పద్ధతి అంటారు.

మద్రాసులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ. ఐ. టి) కంప్యూటర్‌ను ఉపయోగించి మెదడు తరంగాలను వివరంగా తెలుసుకోవడం కోసం న్యూరాలజీ సంస్థ ఆ సంస్థలో కలిసి పని చేస్తున్నది.

ఒక వ్యక్తి మెదడు తరంగాలను మరో వ్యక్తి మెదడులోకి పంపితే కలిగే ప్రభావాన్ని పరిశీలించాలని కూడా సంస్థ ప్రయత్నం చేస్తున్నది. దీనివల్ల మెదడు సంబంధమయిన రుగ్మతలకు కొత్త చికిత్సా విధానం తెలియ వచ్చునని ప్రొఫెసర్ రామమూర్తి అన్నారు.

ఆత్మవిశ్వాసంతో సవాళ్ళ ప్రతిఘటన: ప్రధాని ఉద్బోధ

మద్రాసు, సెప్టెంబరు 10 : దేశంలో ఏర్పడిన విపరీతమయిన యిబ్బందుల వల్ల ఎదురవుతున్న సవాలును కృత నిశ్చయంతో ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనవలసిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ప్రజలను కోరారు.

అంధకారం అలముకున్న, కాంతిలేశమన్నో ఉన్నాయని, భారత్ ముందుకు సాగుతున్నదని, శక్తిమంతంగా ఉన్నదని చెప్పడానికి ఎన్నో దృష్టాంతాలున్నాయని ఆమె చెప్పారు. భవిష్యత్తుపట్ల నిశ్చయాన్ని కోల్పోవలసిన అవసరంలేదని ఆమె పేర్కొన్నారు.

నిన్న యిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, స్వతంత్రం పొందిన అనంతరం భారత్ ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నదనీ, యిప్పటి పరిస్థితి మరొక సవాలని శ్రీమతి గాంధి చెప్పారు. ఈ పరిస్థితిని ఒక బరువుగా గాక, మనశక్తికి, ఐక్యతకు, సమర్థతకు ఒక పరీక్షగా పరిగణించవలసిందని ఆమెకోరారు

ఇది ప్రభుత్వానికేగాక, ప్రజలందరికీ సవాలని, తమిళనాడు ప్రజలు భారత్‌లోని మిగిలిన వారికి మార్గం చూపుతారని ఆశిస్తున్నామని ఆమె అన్నారు.

పరిష్కారాలు కనుగొనడం విషయంలో ప్రభుత్వం నిర్వహించవలసింది చెప్పుకోగ్గ పాత్ర అయినప్పటికీ, ఈ సమస్యలో అంతర్భాగమయిన అంశాలు, సంస్థాగతమైనవి, ఎదుర్కొనవలసినవో, దేశీయంగా పని అదుపులో లేని ప్రవృత్తి వైపరీత్యాలవంటి కారణాలవల్ల ఎదురయిన నెన్నో ప్రజలు కూడా అర్థంచేసుకుని తీరాలని ప్రధాని చెప్పారు.

మొత్తం పరిస్థితిని ప్రజలు అర్థంచేసుకోకపోతే సమస్యల పరిష్కారానికి సక్రమమయిన వాతావరణం ఏర్పడదని శ్రీమతిగాంధి హెచ్చరించారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వాన్ని బలహీనపర్చడానికి ఈ ఇబ్బందులను వినియోగించుకునేపార్టీలు, వర్గాలు, వ్యక్తులు ఈ దేశంలో ఉన్నారని ఆమె పేర్కొన్నారు.

ధరల పెరుగుదల, అత్యవసర వస్తువుల కొరత ఒక విషవలయంలో భాగాలని, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం యిటీవల చర్యలు తీసుకున్నదని ప్రధాని వివరించారు.

పేద ప్రజలు యిప్పటికే తమకు అవసరమయిన దానికన్నా తక్కువ వాడుకుంటున్నారనీ, అందువల్ల వారిని వాడకం తగ్గించుకోవాలని అగడడం అసాధ్యమని శ్రీమతి గాంధి అన్నారు. కాని కొనుగోళ్లు తగ్గించుకోవడం ద్వారా తమను తాము అదుపు చేసుకోగల వర్గాలు కొన్ని ఉన్నాయని, అది అధికధరల అదుపునకు ఒక మార్గమని ఆమె వివరించారు.

దేశపు అభివృద్ధివల్ల, ప్రజల "నూతన దృక్పథంవల్ల" కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఆమె చెప్పారు.

కోరికలు ఎంత త్వరగా పెరిగి పోతాయో తెలుసుకోలేకపోవటం మన పెద్ద పొరపాట్లలో ఒకటి శ్రీమతిగాంధి పేర్కొన్నారు. అనుకున్న దానికన్నా చాలా ఎక్కువ మంది యితోధిక నీటిపారుదల సదుపాయాలు, ఎరువులు, అధికరాబడి రకాల విత్తనాలు మొదలయిన వాటిని కోరుతున్నారని ఆమె అన్నారు. జనాభా పెరుగుదలవల్ల ఈ పరిస్థితి తీవ్రతరమయిందని ఆమె వివరించారు.

రష్యా, చైనా కూడా అమెరికా నుంచి ఆహార ధాన్యాలు కొనుగోలు చేస్తుండగాభారత దేశం భిక్షపాత్రుడయినట్టు పేర్కొనడం జరుగుతున్నదని ఆమె అన్నారు. భారత్ తన సమస్యలను ప్రజాస్వామిక పద్ధతిలో పరిష్కరించుకుంటున్నదని అందువల్ల మన సమస్యలు ప్రత్యేకమయినవని శ్రీమతిగాంధి వివరించారు.

భారత్ వంటి వైశాల్యమూ, వైవిధ్యమూ కల దేశానికి ప్రజాస్వామిక, స్వతంత్ర చక్కటే సరయిన వ్యవస్థ అని తాము దృఢంగా విశ్వసిస్తున్నామని ఆమె అన్నారు.

కొందరు వ్యక్తులు తమ లక్ష్యాలను సాధించుకోవడం కోసం విద్యార్థులను "ఉత్తేజయ్యడం" పట్ల శ్రీమతిగాంధి విచారం వ్యక్తం చేశారు. విద్యార్థుల గురించి మాట్లాడడానికి యువతలు చాలామంది యిష్టపడతారని, వారి సంఘంలో ప్రయత్నించబడుతున్న మార్పులు విప్లవాత్మకమైనవి అని ఆమె వివరించారు. కొందరు యువజనులు అలాంటి మార్పులు కోరడం లేదని ఆమెపేర్కొన్నారు.

సోషలిస్టుపార్టీ వలంటీర్ల అరెస్టు

ప్రధానికి వ్యతిరేకంగా రెండుచోట్ల నల్లజెండాల

తల నొప్పా?
2 ఆస్ప్రో తీసుకోండి
వెంటనే ఉపశమనం
నెక్షణ ఆస్ప్రో నొప్పిని అతిశీఘ్రంగా తొలగించును
ASPRO
A.G.64.TL

కథావ్ చీరలు
సరికొత్త వెరైటీలు వచ్చాయి! త్వరపడండి!
శ్రీ టెక్స్‌టైల్స్ సెంటర్
PHONE: 74401
బస్టాండ్‌కు దగ్గర్లో గున్నర్‌పేట్ విజయవాడ-2

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స అవసరములేదు!
Bensons-2141-TEL

జైళ్ళ సంస్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలి: సుప్రీం కోర్టు భావం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: జైళ్లలోని పరిస్థితులను చక్కదిద్దుతూ సంస్కరణలు తీసుకురాకపోవడం ఖైదీలకు ఇచ్చిన రాజ్యాంగ హక్కులను హరించడం క్రిందికి రాకపోయినప్పటికీ, ఆ పరిస్థితులను కారుణ్య దృష్టితో సంస్కరించడానికి ప్రాధాన్యం ఇవ్వాలని సుప్రీం కోర్టు నేడు సూచించింది.

విశాఖపట్టణం సెంట్రల్ జైలులో కష్టాలు అనుభవిస్తున్న ముగ్గురు సక్సరైట్ ఖైదీలు దాఖలు చేసుకున్న రిట్ దరఖాస్తులపై సుప్రీం కోర్టు తీర్పు ఇస్తూ పై అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

శ్రీయుతులు నాగభూషణం పట్నాయక్, భువన్‌మోహన్ పట్నాయక్, సి. హుస్సేన్ తమకు కొన్ని సౌకర్యాలు కలుగచేయాలని తమ దరఖాస్తులలో కోరారు. కాని ఈ సౌకర్యాలు కలుగజేయడానికి సుప్రీంకోర్టు నిరాకరిస్తూ, వారికిగల ప్రాథమిక హక్కులలో జోక్యం చేసుకున్నట్లు వారి ఫిర్యాదులు ఋజువు చేయలేదని పేర్కొన్నారు. అయితే, ఖైదీలకు ప్రాథమిక హక్కులు ఏమీలేవని తమ తీర్పు అర్థంకాదని కూడా తెలిపారు.

ముగ్గురు న్యాయమూర్తులతో ఏర్పడిన ధర్మాసనం తరపున న్యాయమూర్తి శ్రీ వై. వి. చంద్రచూడ్ తీర్పును చదివారు.

—:o:—

చీరాలలో గ్లాక్సో డబ్బా రు. 42 లు

(స్వకీయ విలేఖరి)

చీరాల, సెప్టెంబరు 10 ఇక్కడ పసిపిల్లల పాలడబ్బాలు సహా అన్ని సమస్తుల ధరలు విపరీతంగా పెరిగాయి. వడ్డు క్వింటాల్ 95 నుంచి ఇప్పుడు రు. 120 కి, బియ్యం కిలో రు. 2 నుంచి 2.50 కి, కందిపప్పు రు. 3.30 నుంచి రు. 4 కు, కొబ్బరినూనె రు. 15 నుంచి రు. 18 కి, వేరుశనగ నూనె రు. 8.50 నుంచి రు. 9.60 కి పెరిగాయి. పసిపిల్లల పాలడబ్బాలు బహిరంగంగా అమ్మడం లేదు. గ్లాక్సో పాల డబ్బా 21 నుంచి రు. 42 కు పెంచి అమ్ముతున్నారు. కిరసనాయిలు లీటరు రు. 2 లు, సిమెంటు బస్తా రు. 50 లు అమ్ముతున్నట్లు తెలిసింది.

డి కార్డుల వారు, బియ్యం పురుగుపట్టి తినడానికి బాగా లేదని తమకు వద్దంటున్నారు.

క్రూడ్ ఆయిల్‌పై ఎక్సైజు సుంకం: పార్లమెంటులో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 : చమురు అభివృద్ధి నిధిని ఏర్పాటు చేసేందుకు, క్రూడ్ ఆయిల్‌పైనా, సహజవాయువుపైనా సెస్సు రూపేణా ఎక్సైజు సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన చమురు పరిశ్రమ (అభివృద్ధి) బిల్లును పార్లమెంటు ఆమోదించింది.

చమురు పరిశ్రమకు సంబంధించిన అన్ని విషయాలలోను, అన్వేషణ మొదలు కొని, చమురుశుద్ధి చేయటం, సంపిని మార్కెటింగ్ పరిశోధన లూ అన్ని విషయాలకూ సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే సంస్థలకు ఆర్థిక సహాయం అందించే నిమిత్తం లూ ఈ ధన ఉపయోగించబడుతుంది.

ప్రారంభంలో దేశంలో ఉత్పత్తి అయి, చమురుశుద్ధి, కర్మాగారాలకు అందించబడే క్రూడ్ ఆయిలుపై టన్నుకి రు 60 చొప్పున ఎక్సైజు సుంకం విధించ సంకల్పించబడిందని, రాజ్యసభలో నిన్న శాంబిల్లుపై జరిగిన చర్చకి సమాధానం ఇస్తూ, పెట్రోలియం రసాయనాలశాఖ మంత్రి, శ్రీ డి. కె. బారువా తెలియజేశారు.

కృష్ణా జిల్లాలో ఎరువులస్థితి

బందరు, సెప్టెంబరు 10 కృష్ణాజిల్లాలో 9133 మెట్రిక్ టన్నుల నత్రజని ఎరువులు సరఫరా చేశారు. ఇంకా 5453 మెట్రిక్ టన్నులు కేటాయించవలసి ఉంది. సెప్టెంబరు 30 వ రకు జిల్లాలోని పంటలకు 2946 మెట్రిక్ టన్నుల నత్రజని కావలసి ఉంది. అంచనా ప్రకారం 1974 ఆగస్టు సెప్టెంబరు మాసాల్లో రాబోవు ఎరువుల మొత్తం 3441 మెట్రిక్ టన్నులు. నత్రజని అన్ని రకాల పంటలకు సరిపోవచ్చని అంచనా (స్వపి)

స్త్రీల 1500 మీటర్ల పరుగుపోటీలో చైనాకు స్వర్ణపతకం

టెహరాన్, సెప్టెంబరు 10: ఇక్కడ జరుగుతున్న ఆసియన్ క్రీడోత్సవాలలో మహిళల 1500 మీటర్ల పరుగు పందెంలో చైనాకు స్వర్ణ పతకం లభించింది. పురుషుల 100 మీటర్ల రిలే పరుగు పోటీలో చైనాకు రజత పతకం లభించింది.

స్త్రీల 1500 మీటర్ల పరుగు పందెంలో చైనాకు చెందిన 19 సంవత్సరాల బాలిక సంగ్‌సోహువాకు స్వర్ణ పతకం, చైనాకు చెందిన యూగ్‌ఎన్‌యింగ్‌కు రజత పతకం లభించాయి. ఇజ్రేల్‌కు చెందిన హానా షెబిషికి కాంస్య పతకం లభించింది.

తర్వాత జరిగిన పురుషుల రిలే పరుగు పందెంలో థాయ్‌లండ్‌కు స్వర్ణ పతకం చైనాకు రజత పతకం, సింగపూర్‌కు కాంస్య పతకం లభించాయి.

10 వేల మీటర్ల పరుగు పందెంలో జపాన్‌కు చెందిన యునుసోరిహమడా స్వర్ణ పతకాన్ని, భారత్‌కు చెందిన శివనాథ్ సింగ్ రజత పతకాన్ని పొందాడు.

భారత్‌కు ఇప్పటికి రెండు రజతపతకాలు, రెండు కాంస్యపతకాలు లభించాయి. భారత వస్తాదులలో నలుగురు సుదీప్‌కుమార్ (బాంటమ్ వెయిట్) రామచందర్ యాదవ్ (లైట్ వెయిట్) సుమర్‌సింగ్ (వెల్టర్ వెయిట్) విశ్వనాథ్ (సూపర్ హెవీ వెయిట్) ఏమీ పతకాలు సాధించలేక పోయారు. అయితే రామచందర్ (ఫ్లయ్ వెయిట్) చరణ్‌దీప్ (ఫ్లయివెయిట్) ముక్తియార్‌సింగ్ (మిడిల్ వెయిట్) వి. సుక్‌చెయిన్ (హెవీవెయిట్) నేత్రిపాల్ (హెవీ వెయిట్) ఇంకా పోటీలో వున్నారు.

స్త్రీల బాడ్మింటన్ పోటీలలో చైనాకు స్వర్ణపతకం, ఇండోనీసియాకు రజతపతకం, జపాన్‌కు కాంస్య పతకం లభించాయి.

నిన్న జరిగిన హాకీ పోటీలో జపాన్‌జట్టు ఇరాన్ పై 7—0 స్కోరుతో గెలుపొందింది

ఫెదర్ వెయిట్ కుస్తీ పోటీలలో ఇరాన్‌కు చెందిన అక్బర్‌ఎదోల్లాహి స్వర్ణ పతకం పొందారు.

సాబ్రె ఫెన్సింగ్ పోటీలలో ఇరాన్ జట్టు స్వర్ణపతకం, జపాన్‌కు రజత పతకం, చైనాకు కాంస్య పతకం లభించాయి.

నిన్న మధ్యాహ్నానికి ఆయా దేశాలకు లభించిన పతకాల వివరాలు:

	స్వర్ణ—	రజత—	కాంస్య
జపాన్	50—	25—	26
చైనా	18—	30—	13
ఉత్తరకొరియా	16—	0—	11
దక్షిణకొరియా	9—	9—	10
ఇరాన్	8—	17—	7
థాయ్‌లండ్	2—	2—	6
బర్మా	1—	2—	2
ఇజ్రేల్	1—	0—	3
ఫిలిప్పీన్స్	0—	2—	10
సింగపూర్	0—	2—	6
భారత్	0—	2—	2
ఇండోనీసియా	0—	1—	0
ఇరాక్	0—	0—	4
మంగోలియా	0—	0—	2
పాకిస్తాన్	0—	0—	1
మలేసియా	0—	0—	1

బాక్సింగ్ పోటీలు నిలుపుదల

నిన్న బాక్సింగ్ పోటీల సందర్భంలో ప్రకటించిన ఒక ఫలితం పై ఉత్తర కొరియా బృందం తీవ్రమైన అలజడి లేదీసి, దవుర్జన్యానికి కూడా తలపడడంతో ఈ పోటీలను నిలిపి వేశారు. నిన్న జరిగిన లైట్ ఫ్లయి వెయిట్ తక్కిన బాక్సింగ్ పోటీల సందర్భంలో ఉత్తరకొరియాకు చెందిన కిసుహన్ గిల్‌కు, ఇరాన్‌కు చెందిన అదుల్ రెజీఅన్సారీకి పోటీ జరిగింది. మొదటి బేట్ పూర్తికాగానే దీనిపై ఇరాన్‌కు అనుకూలంగా నిర్ణయం ప్రకటించినందుకు ఉత్తర కొరియా ఆటగాడు, అధికారులు, పాత్రికేయులు తీవ్ర నిరసన తెలిపారు. సుమారు 100 మంది పోటీ జరిగే స్థలం వద్దకు చొచ్చుకొనివెళ్లి పోటీలకు అంతరాయం కలిగించారు.

బాక్సింగ్ స్టేడియంలో మూడు గంటల సేపు తీవ్రవాగ్వివాదం జరిగిన తర్వాత ఈ విషయం నిర్వాహక సంఘం పరిశీలనకు నివేదిస్తున్నట్లు, అధికార ప్రకటన తెలుపబడింది. ఉత్తర కొరియా వ్రాతమూలకంగా ఇచ్చిన నిరసనపై నిర్వాహక సంఘం తీర్పు ఇచ్చే వరకు ఈ బాక్సింగ్ పోటీ నిలిపి వేస్తారు.

మొన్న 7వ తేదీన హైదరాబాదు జూబిలీ హాలులో జరిగిన రవాణాశాఖ అధికార్ల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగించారు. వేదికపై రవాణా మంత్రి శ్రీ చొక్కారావు, పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ రాజారాం ఉన్నారు.

ప్రజావసరాలకు విజ్ఞాన శాస్త్ర వినియోగం: ప్రధాని హితవు

మద్రాసు, సెప్టెంబరు 10: పారిశ్రామిక విప్లవం సంభవించింది అగాయతు అనుసరిస్తున్న పంథాను మార్చేందుకు విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక విద్యలకు ఒక నూతన లక్ష్యాన్ని సంతరింపజేయాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 11 వ స్నాతకోపన్యాసం గావిస్తూ అన్నారు.

"కేవలం జాతీయ అవసరాలను కాక, సమైక్య ప్రపంచ దృక్పథాన్ని అలవరచుకొనడం మన లక్ష్యం కావాలి. ప్రపంచ ప్రజల ప్రాథమిక అవసరాలు —ఆహారం, మందులు, విద్య— తీర్చడం బహు దేశాల కృషి ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది." అని శ్రీమతి గాంధి ప్రకటించారు.

బొగ్గు లేక చమురు సాధ్యమైనంత తక్కువగా అవసరం కాగల ఎరువులు, మొదలైన వాటిని వినియోగించుకుని వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి పరిశోధన అవసరమని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు.

"మన నదులు, సరస్సులు, అడవులు, గనుల దుర్వినియోగాన్ని, దుబారాను నిరోధించాలి. సూర్యునితోను, వాయువుతోను తరంగాలతోను వెలిమి చేసి, వాటిలో వున్న బ్రహ్మాండమైన శక్తిని మానవ సంక్షేమానికి వినియోగించుకునే మార్గాలను కనుగొనాలి" అని కూడా ఆమె అన్నారు.

భారత దేశం తన శాస్త్ర వేత్తలను చూచుకుని గర్వించవచ్చునని, కాని వారి సంఖ్య దృష్ట్యా మనం వారినుంచి ఇతోధికంగా ఆశించవచ్చునంటే తమను అపార్థం చేసుకోరాదని శ్రీమతి గాంధి తెల్పారు. పరిపాలనా సంబంధమైన పద్ధతులవల్ల, మన యువ జనుల ప్రతిభకు తగ్గట్టుగా మనం అవకాశాలు కల్పించలేక పోవడం వల్ల మన విజ్ఞాన శాస్త్రానికి కొన్ని అవరోధాలు కలుగుతున్నాయి. లభ్యమయ్యే మనుష్య శక్తిని పూర్తిగా వినియోగించుకోనలేక పోతున్నాము" అని కూడా ఆమె అన్నారు.

అంక్టాడ్ మేధావుల వలసను అంచనా వేస్తూ ఒక్క 1970 లోనే భారతదేశం అమెరికాకు 656 కోట్ల 30 లక్షలు రూపాయలు ఇచ్చినట్లు తెల్పింది. 1970 లో అమెరికా వర్తమానన దేశాలన్నిటినుంచి మొత్తం 2775 కోట్ల రూపాయల మేరకు ప్రయోజనం పొందింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శిక్షణ పొంది విదేశాలకు వెళ్లిన పలువురు భారతీయ సాంకేతిక నిపుణులు స్వదేశానికి తిరిగి వచ్చినందుకు తాము ఆనందిస్తున్నామని ఈ సందర్భంలో ప్రధానమంత్రి తెల్పారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ 27 సంవత్సరాలలో సాంకేతిక విజ్ఞానంలో భారత దేశం నిజమైన ప్రగతిని చాలా సాధించిందని శ్రీమతి గాంధి అన్నారు. "మనం ఇటీవల జరిపిన అణుశక్తి సాధనం పరీక్ష మన సాంకేతిక సామర్థ్యానికి చిహ్నం" అని కూడా ఆమె సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

"అయినప్పటికీ, మనం ఇంకా ప్రజల అవసరాలను తీర్చలేక పోతున్నాం. ఇంకా చాలా దైన్యం, నిరుద్యోగం అలాగే ఉండి పోయాయి. అసలే క్లిష్టంగా ఉన్న మన ఆర్థిక పరిస్థితి అంతర్జాతీయ ద్రవ్య, ఇంధన సంక్షోభాల వల్ల మరింత దెబ్బ తిన్నది" అని కూడా ప్రధానమంత్రి అన్నారు.

ఐ. టి. ఐ. డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. టి. చాందీ ప్రసంగిస్తూ, దేశ విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక విద్యా పథకానికి అనుగుణంగా ఈ సంస్థ తన విద్యావిషయక కార్యక్రమంలో నైపుణ్యం ప్రవేశ పెట్టడానికి, పరిశోధనను పునర్వ్యవస్థీకరించడానికి శాయశక్తులా కృషి చేయుగలదన్నారు. ఈ సంస్థను నెలకొల్పడంలో సహకరించిన పశ్చిమ జర్మనీ ఇంతవరకు రు. 11 కోట్ల సహాయం అందజేసిందని తెల్పారు.

మొత్తం 551 మంది విద్యార్థులు నిన్న తమ డిగ్రీలను, డిప్లొమాలను తీసుకున్నారు. శ్రీ గగన్ ప్రతాప్(ఏరోనాటికల్ ఇంజనీరింగ్)కు రాష్ట్రపతి పతకం, శ్రీ చంద్రశేఖర్ బాలకృష్ణన్ (మెటలర్జీ)కు గవర్నర్ పతకం లభించాయి.

జవాన్‌ల సంక్షేమ నిధికి ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు వసూలు చేసిన రు. 20000 లకు ఒక చెక్కును ప్రధానమంత్రికి అందజేయడం జరిగింది.

తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా, కేంద్ర పరిశ్రమల అభివృద్ధి శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ వి. ఆర్. నెడుంజెళియన్ ప్రభృతులు కూడా స్నాతకోత్సవానికి హాజరయ్యారు.

—:o:—

పశ్చిమగోదావరిని ఆంధ్రయూనివర్సిటీలో వుంచాలి: మూర్తిరాజు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 10 :పశ్చిమ గోదావరి జిల్లాను కొత్తగా ఏర్పడే నాగార్జున విశ్వవిద్యాలయానికి అనుబంధం చేసే బదులు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉంచితేనే అప్పుడే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటగలదని మాజీ మంత్రి శ్రీ వింతలపాటి మూర్తిరాజు ఒక ప్రకటనలో తెలుపుతున్నారు.

శ్రీ మూర్తిరాజు యిలా చెబుతున్నారు "ఒక్కొక్క విశ్వవిద్యాలయంలో నాలుగు జిల్లాలు ఉంచితే బాగుంటుంది. నెల్లూరు జిల్లాను తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి తప్పించి శ్రీ నాగార్జున సాగర్ విశ్వవిద్యాలయానికి అనుబంధం చేసి పశ్చిమ గోదావరిని ఆంధ్రకే ఉంచితే మూడు విశ్వవిద్యాలయాలు నాలుగేసి జిల్లాలు చొప్పున ఉంటగలవు."

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radha krishna, Vijayawada.
Phones: 75667 & 75226.

నెలాఖ
ప్రియ మిత్ర సమానం, అతి విశ్వాసనీయం.
టాటావారి తయారి
3 బ్యాండ్ల ఎలెక్ట్రా
Creative Unit-A 1426

రేపే విడుదల!
ఈ దిగువ కేంద్రములలో.....
ఉదయం 9 గం॥ 36 ని॥ల ఆటతో ప్రారంభం!

శ్రీ రామా టాకీస్	...	విజయవాడ
నవరంగ్ ఎ/సి థియేటర్	...	విజయవాడ
లిబర్టీ టాకీస్	...	గుంటూరు
సంగీత్ ఎ/సి థియేటర్	...	విశాఖపట్నం
శ్యామలా టాకీస్	...	రాజమండ్రి
వెంకటేశ్వర టాకీస్	...	కాకినాడ
న్యూ టాకీ పిక్చర్‌ప్యాలెస్	...	నెల్లూరు
శ్రీ సత్యనారాయణ టాకీస్	...	తెనాలి
శ్రీ కేసరీ పిక్చర్ ప్యాలెస్	...	ఏలూరు
యన్. సి. యస్. థియేటర్	...	విజయనగరం
రాధిక థియేటర్	...	మచిలీపట్టణం
సత్యకృష్ణ ప్యాలెస్	...	భీమవరం
శ్రీ గంగా మహల్	...	గుడివాడ
శ్రీనివాస మహల్	...	శ్రీకాకుళం
వెంకటేశ్వర టాకీస్	...	అమలాపురం
రాయల్ టాకీస్	...	తణుకు
రేలంగి చిత్ర మందిర్	...	తాడేపల్లిగూడెం
భవాని థియేటర్	...	చీరాల
బాలకృష్ణ సూపర్ డీలక్స్	...	ఒంగోలు
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	...	పార్వతీపురం
రహమతీయపిక్చర్‌ప్యాలెస్	...	కడప
శ్రీ రామ్	...	కర్నూలు
నీలమ్ థియేటర్	...	అనంతపురం
ప్రతాప్ టాకీస్	...	తిరుపతి
సంగం థియేటర్	...	బళ్ళారి
దీపక్ మహల్	...	హైదరాబాద్
రీగల్ సినిమా	...	హైదరాబాద్
అజంతా టాకీస్	...	సికిందరాబాద్
అలంకార్ థియేటర్	...	వరంగల్
వెంకటలక్ష్మి టాకీస్	...	ఖమ్మంమెట్టు

అతి త్వరలో

నటరాజ్ థియేటర్	...	కరీంనగర్
రాజా పిక్చర్ ప్యాలెస్	...	అనకాపల్లి
అన్నపూర్ణ థియేటర్	...	పాలకొల్లు

అన్నిముఖ్య కేంద్రాలలో ఈనెల 19 న మ్యాట్నీతో విడుదల!
ఎన్.ఎ.టి.వారి ప్రథమ చిత్రం!
ఎన్.ఎ.టి.వారి
పచ్చిపుల్లయ్య
నిర్మాత: త్రివిక్రమరావు
దర్శకత్వం: తాతినేని ప్రకాశరావు
సంగీతం: టి.వి.రాజు
విశ్వశాంతి రిలీజ్

రసాయనికపు ఎరువుల కొరత సమయములో పంట దిగుబడిని తగ్గకుండా నిలుపుట ఎలా?

రైతులకు సలహాలు



నాణ్యమైన పొగాకును స్థిరముగా ఉత్పత్తి చేయుటకు అన్ని పోషక పదార్థములు కలిగిన రసాయనిక ఎరువును తగినంతగా వేయుట చాలా అవసరము. అయితే కృషి/పూసార అభివృద్ధి పద్ధతులను పూర్తిగా పాటించక పోయినట్లయితే, ఒక్క రసాయనిక ఎరువులతోనే ఉత్పత్తిని అధికము చేయుట సాధ్యము కాదు.

ప్రస్తుత రసాయనిక ఎరువుల కొరత కాలములో అధిక దిగుబడిని పొందుటకు సహాయపడు ఈ దిగువ ఉదహరింపబడిన పద్ధతులను అవలంబించుటలో ఎక్కువ శ్రద్ధ వహించిన, హెక్టారు నుండి దిగుబడి తగ్గకుండా స్థిరముగా పొందవచ్చును.

అధిక స్థిరమైన దిగుబడి పొందుటకు సహాయపడు కొన్ని పద్ధతులు క్రింద వివరించబడినవి:—

లోతుగా దున్నుట: వేసవిలో లోతుగా దున్నినచో, భూమిలోనికి గాలి ధారాళంగా ప్రవేశించి, నత్రజని తయారీని వృద్ధి పరచి, భూమిలో తేమను అధికమును చేయుటకు తోడ్పడును. లోతుగా దున్నుటవలన సుమారు 10–15 శాతము పంట దిగుబడిని పెంచవచ్చును. అంతేకాక, భూమిలోని నత్రజని అధిక మగుటచే హెక్టారుకు సుమారు 5 కి. గ్రా. వరకు నత్రజని వాడుక తగ్గించవచ్చును.

పశువుల పెంట వేయుట: ప్రస్తుత రసాయనిక ఎరువుల కొరత సమయములో పశువుల పెంట వాడుక ఎంతో అవసరము. హెక్టారుకు 5 టన్నుల పశువుల పెంట వాడినచో, ఇది నేల భౌతిక లక్షణములను వృద్ధి పరచి, సూక్ష్మ పోషకపదార్థములనందించుటతోపాటు హెక్టారుకు 20 కి. గ్రా. నత్రజని, 10 కి. గ్రా. భాస్వరమును, 25 కి. గ్రా. పొటాష్‌ను సమకూర్చును.

రసాయనికపు ఎరువుల వాడుక: ప్రస్తుత కొరత సమయములో, ఈ ఎరువులను పొలములో వెదజల్లితే ఎంతో వృథా చేస్తున్నామని గమనించాలి. ఎరువును మొక్క నాటు వరుసలో తీసిన నాగలి దాళ్ళలో నాటుటకు రెండు-మూడు వారములు ముందుగా వేసి, మనముపయోగించు ఈ ఖరీదైన రసాయనికపు ఎరువుల నుండి తగినంత హెచ్చు విలువను పొందుటకు ప్రయత్నించండి.

నాట్ల అదును: ప్రతి ప్రాంతమునకు, ప్రతి ఋతువునకు అధిక దిగుబడి పొందుటకు అనువైన నాట్ల అదను కలదు. అలస్యముగా నాటుట వలన సుమారు 30 శాతము వరకు దిగుబడులు తగ్గవచ్చును. మీ ప్రాంతమునకు సరిపడునట్లు సకాలములో నాట్లు వేయండి. బురదలో ఎంత మాత్రము నాటరాదు. దీనివలన దిగుబడి తగ్గిపోవును. తుపాను లేక భారీ వర్షసూచనలున్నచో మొక్క నాటుటకు పూనుకొనవద్దు. నాటివలన పొలంలో మొక్క బ్రతుకుట కష్టమై, పంట దిగుబడి చాలా దెబ్బతినును.

నారు మొక్కలు: పొలంలో నాటిన మొక్కలు బాగా బ్రతుకుటకే కాక, ప్రథమదశలో మంచి పెరుగుదలకు, అధిక పంట దిగుబడికి మేలైన, ధృఢమైన నారు ఎంతో అవసరం.

మణేదలు: పొలంలో నాటిన మొక్కలు సూటికి నూరు శాతం బ్రతికించుటకు ప్రయత్నించండి. పొలములో 10 శాతము ఖాళీలున్న యెడల పంట దిగుబడిలో సుమారు 5 శాతము తగ్గుటకు అవకాశమున్నది.

అంతరకృషి: భూమిలో ముఖ్యంగా తేమ ఎక్కువగా నున్నపుడు సరియైన అంతరకృషి మొక్క పెరుగుదలకు ఇతోధికంగా సహాయపడుతుంది. పంట చివరి దశలో, భూమిలో నీర్పడు పగుళ్ళను "గుంటక" సహాయముతో కప్పివేయుటకు ప్రయత్నించండి. తద్వారా నీటి ఎద్దడివలన హాని తగ్గి, పంట దిగుబడి, నాణ్యత వృద్ధి చెందుతాయి.

పొగమల్లె (బోడు)ను పెరికి వేయుట: పొగమల్లె (బోడు) దిగుబడిని చాల వరకు తగ్గించును. దీని వ్యాప్తి యొక్క తీవ్రతననుసరించి, దిగుబడిలో 10 నుండి 50 శాతము వరకు నష్టము కలుగును. కనుక సకాలములో బోడును పెరికి, నాశనము చేయండి.

తలకొట్టుట: సరియైన విధముగా తలకొట్టుట లేక పువ్వుల గుత్తిలోని ప్రక్క రెమ్మలను తీయుటవలన, సాధారణముగా రైతులు చెలపకుండా మొక్కపై విడిచివేయు పై రెండు-మూడు ఆకులను చెలుచుటవలన ఆకు వృద్ధి చెందుటయేకాక, 10 నుండి 15 శాతము అధిక దిగుబడి పొందే అవకాశము కలదు.

ఆకు చెలుపు: పక్వానికి వచ్చిన ఆకును జాగ్రత్తగా చెలవండి. పొలములో ఆకు ఎక్కువగా పండినచో, చెలిచిన ఆకులో చాల నష్టము కలుగును. పచ్చి ఆకు చెలుచుటవలన నాణ్యత తగ్గును.

పచ్చి/క్యూరు చేసిన ఆకులలో నష్టములు: పచ్చి ఆకును కట్టు సమయములోను, క్యూరు చేసిన ఆకు బారను నుండి దించు సమయములోను 10 శాతము వరకు ఆకు నష్టపడుటకు అవకాశమున్నది. తగుమాత్రము జాగ్రత్త వహించినచో ఈ నష్టాన్ని తగ్గించి, హెక్టారు దిగుబడిని వృద్ధి చేసుకొనవచ్చును.

మండె వేయుట/గ్రేడు చేయుట: పొగాకును మంచి అదునులో నున్నపుడు మండె వేయండి. అంతేకాక, గ్రేడింగు సమయములో ఆకు ఎక్కువగా పొడి/గుల్ల కాకుండా చూచుకొని, నష్టాన్ని తగ్గించుకొనండి.

ప్రస్తుత రసాయనికపు ఎరువుల కొరత సమయములో, లభ్యమైన ఎరువులను సద్వినియోగము చేసి, అధిక దిగుబడులను సాధించుటకు అవలంబించవలసిన ఇతర అన్ని పద్ధతులను పాటించి, అధికోత్పత్తి చేయుట మీ బాధ్యత.

రసాయనికపుఎరువులు లభ్యంకాని ప్రస్తుత పరిస్థితులలో, మునుపటి వలె కాక, ప్రతి రైతు పై సలహాలను తప్పక పాటించి, రసాయనికపు ఎరువులు తక్కువ మోతాదులో ఉపయోగించిన మూలముగా, తగ్గిపోవు ఉత్పత్తిని పశువుల పెంటనుపయోగించి, భర్తీ చేయవలెను.

పొగాకు రైతుల సదుపాయం కోసం

బి.ఎల్.టి.డి ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

వారిచే ప్రచురింపబడినది.

బి.ఎల్.టి.డి పొగాకు శాస్త్రీయ వ్యవసాయక పద్ధతులకు మూలాధారము.

మధుబిక్షమ్
ఇంటి కోడలు
నిర్మాత: పిమల్లికార్జునరావు
దర్శకత్వం: లక్ష్మీదీపక్
సమర్పణ
Veekay